News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :315 | ఖమ్మం | శుక్రవారం డిసెంబర్ 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కేసీఆర్ కుటుంబం తెలంగాణకు శని

### జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో కేసీఆర్ చెప్పాలి..

- కాళేశ్వరం స్కామ్ నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కృష్ణా జలాల గురించి మాట్లాడుతున్నారన్న సంజయ్
- ముడుపుల కోసం తెలంగాణను తాకట్టు పెట్టారని మండిపాటు
- రేవంత్ భాష ఆయన్నే నష్టపరుస్తుందని వ్యాఖ్య



కృష్ణా నదీ జలాల అంశంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఇప్పుడు కృష్ణా జలాల విషయాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని స్పష్టంగా చెప్పారు. కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు జరిగిన నష్టానికి పూర్తిగా కేసీఆర్‌నే బాధ్యుడని వ్యాఖ్యానించారు. కృష్ణా నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను కేసీఆర్ తాకట్టు పెట్టారని బండి సంజయ్ ఆరోపించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. 575 టీఎంసీల కోసం పోరాడాల్సిన సందర్భంలో కేసీఆర్ మౌనంగా ఉన్నారు. ముడుపుల కోసమే

వివరాలు 2లో..

# నా పునర్నియామకంపై కేసీఆర్‌నే అడగండి..



'ఉద్యోగ విరమణ అనంతరం నా పునర్నియామకంపై నన్నెందుకు అడుగుతారు..? ఆ విషయం కేసీఆర్‌నే అడగండి' అని ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసు విచారణ సందర్భంగా ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ప్రశ్నలకు సమాధానమిచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కస్టోడియల్ ఇంటరాగేషన్ చివరి రోజైన గురువారం సిట్ పలు కోణాల్లో ఆయనను విచారించింది. హరీశ్‌రావుకు మావోయిస్టుల నుంచి ప్రాణహాని ఉన్నందున జాగ్రత్తలు చెప్పేందుకు మాత్రమే ఆయనతో తరచూ సంప్రదింపులు జరిపాం తప్ప వేరే ఉద్దేశం లేదని విచారణలో ప్రభాకర్‌రావు చెప్పినట్లు సమాచారం. ప్రభాకర్‌రావు ఉద్యోగ విరమణ అనంతరం ఆయన్ని తిరిగి నియమించడంలోనే మతలబు ఉందని విశ్వసిస్తున్న సిట్ ఆ కోణంలోనే విచారణ జరుపుతోంది. ప్రభాకర్‌రావును రెండు విడతలుగా కొనసాగించడంతో పాటు ఏకంగా ఇంటెలిజెన్స్ చీఫ్ స్థానంలోనూ కూర్చోబెట్టడం వెనక

వివరాలు 2లో..

- హరీశ్‌రావుకు మావోయిస్టులతో ప్రాణహాని ఉన్నందున జాగ్రత్తలు చెప్పేందుకు తరచూ ఆయనను సంప్రదించా
- సిట్ ప్రశ్నలకు ప్రభాకర్‌రావు సమాధానాలు
- మరో ముగ్గురు నిందితులను వేర్వేరుగా విచారించి వాంగ్మూలాల నమోదు
- సిట్‌తో ఇంటెలిజెన్స్ చీఫ్ భేటీ.. ప్రముఖులకు నోటీసుల అంశంపై చర్చ

## ఐసీసీసీలో సుదీర్ఘ సమీక్ష

వారం రోజులుగా సిట్ విచారణ జరిగిన నేపథ్యంలో గురువారం ఉన్నతాధికారులు కీలక సమీక్ష నిర్వహించారు. ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్‌కుమార్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో సిట్ చీఫ్ సజ్జనార్‌తో పాటు సభ్యులతో సమీక్షించారు. దర్యాప్తు పురోగతిని తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రముఖులకు నోటీసుల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. మరోసారి సమీక్షించి తుది నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు సమాచారం.

## బంగ్లాదేశ్‌లో మరో హిందూ యువకుడిపై గ్రామస్థులు దాడి.. చికిత్స పొందుతూ మృతి

రాజ్‌బరి జిల్లాలో దారుణం
సామ్రాట్‌పై దాడి చేసిన గ్రామస్థులు
చికిత్స పొందుతూ సామ్రాట్ మృతి

వివరాలు 2లో..



## ఓటు వేస్తే కారు, బంగారం, థాయ్‌లాండ్ ట్రిప్!

### పుణే ఎన్నికల్లో ఆశ్చర్యపరుస్తున్న హామీలు

- జనవరి 15న పుణే మున్సిపల్ ఎన్నికలు
- ఓటర్లను ఆకర్షించేందుకు ఖరీదైన కానుకలు, ఉచితాలు ప్రకటిస్తున్న అభ్యర్థులు
- కొందరు అభ్యర్థులు కొన్ని గజాల భూమిని కూడా ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం

వివరాలు 2లో..



## ఆర్టికల్ 370 గోడను కూల్చేశాం

కాంగ్రెస్‌లో ఒక కుటుంబాన్నే కీర్తించడం దారుణం

ప్రధాని మోదీ

లఖ్‌నవూలో ప్రేరణా స్థల్ ప్రారంభం



లఖ్‌నవూ: జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 అనే గోడను కూల్చేయడాన్ని భాజపా గర్వకారణంగా భావిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వారసత్వ రాజకీయాలు చేసే కాంగ్రెస్ పార్టీలో ఒక కుటుంబాన్నే కీర్తించడం దారుణమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా గురువారం ఆయన ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో 'రాష్ట్రీయ ప్రేరణా స్థల్'ను ప్రారంభించారు. 65 ఎకరాల్లో రూ.230 కోట్లతో నిర్మించిన ఈ జాతీయ స్మారకంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, వాజ్‌పేయీల విగ్రహాలను ఆవిష్కరించారు. కమలం ఆకారంలో నిర్మించిన మ్యూజియాన్ని ప్రారంభించి దానిని తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. 'ఆర్టికల్ 370 అనే గోడను కూల్చే అవకాశం మా ప్రభుత్వానికి రావడాన్ని భాజపా గర్వకారణంగా భావిస్తోంది. రెండు రాజ్యాంగాలను, రెండు జెండాలను, ఇద్దరు ప్రధాన మంత్రులను

వివరాలు 2లో..

## జనగణన తొలి విడతకు రంగం సిద్ధం

### ఏప్రిల్ నుంచి ఇళ్ల వివరాల సేకరణ

దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో జరగనున్న జనగణనకు రంగం సిద్ధమైంది. జనాభా లెక్కింపునకు సంబంధించిన ప్రీ-టెస్ట్ ప్రక్రియ ముగిసింది. జనగణన తొలి

వివరాలు 2లో..




## ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### గాజా ప్రజల వెతలను స్మరించుకున్న పోప్

వాటికన్: ప్రపంచ వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో సాగిన క్రిస్మస్ సంబరాల్లో భాగంగా వాటికన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పోప్ లియో-14.. వివిధ దేశాల్లో నెలకొన్న కల్లోలాలు ఉపశమించాలని ఆకాంక్షించారు. లెబనాన్, పాలస్తీనా, ఇజ్రాయెల్, సిరియాల్లో న్యాయం, శాంతి, సుస్థిరతలు

వివరాలు 2లో..




# చర్చిలకు క్రిస్మస్ శోభ

- విద్యుత్ దీపాలతో చర్చిల అలంకరణ
- కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్న క్రిస్టియన్స్
- తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి
- మంచిర్యాల జిల్లాలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి వివేక్
- జంట నగరాల్లోని చర్చిల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం



**మెదక్:** క్రిస్మస్‌వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ తెల్లవారు జామున ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా చర్చ్ లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రీస్తు స్తుతి గీతాల ఆలాపనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రఖ్యాత మెదక్ కేథడ్రాల్ చర్చి లో ఇవాళ తెల్లవారు జామున 4:30 గంటలకు మార్నింగ్ సర్వీస్ తో క్రిస్మస్ వేడుకలు మొదలయ్యాయి. ఆనవాయితీ ప్రకారం శిలువను ఊరేగింపుగా తీసుకువచ్చి చర్చ్ లోని ప్రధాన వేదికపై ప్రతిష్టించారు. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా(సీ ఎస్ ఐ) మోడరేటర్, మెదక్ డయాసిస్ ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రుబెన్ మార్క్ చీఫ్ గెస్ట్ గా హాజరై భక్తులకు దేవుని వాక్యాన్ని వినిపించారు. తెల్లవారు జామునే పెద్ద సంఖ్యలో భక్తులు చర్చ్ కు తరలివచ్చి అతి ముఖ్యమైనదిగా భావించే మార్నింగ్ సర్వీస్ లో పాల్గొన్నారు. సీ ఎస్ ఐ మెదక్ డయాసిస్ పరిధిలోని 13 జిల్లాల నుంచి తరలి వచ్చిన భక్తులు చర్చ్ లో ఏసు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే పశువుల పాకను దర్శించుకొని గురువుల దీవెనలు అందుకున్నారు. చర్చ్ ముందున్న శిలువ వద్ద కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్.. ఐదుగురు మావోయిస్టులు మృతి



- ఒడిశా కందమాల్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
- భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి
- మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు
- ఘటనా స్థలం నుంచి ఆయుధాలు స్వాధీనం

ఒడిశాలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కందమాల్ జిల్లాలో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో ఐదుగురు

వివరాలు 2లో..



## జీహెచ్ఎంసీలో జోన్లు, సర్కిళ్లు పెంపు... తుది నోటిఫికేషన్ విడుదల

- జీహెచ్ఎంసీలో 150 నుంచి 300కి పెరిగిన వార్డులు
- వార్డుల పునర్విభజనపై తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల
- పరిధిలోకి 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం
- ప్రజల అభ్యంతరాలతో 30కి పైగా వార్డుల పేర్ల మార్పు
- త్వరలో 300 వార్డులకు ఎన్నికలు నిర్వహణకు మార్గం సుగమం

వివరాలు 2లో..

# బంగ్లాదేశ్‌లో మరో హిందూ యువకుడిపై గ్రామస్థులు దాడి.. చికిత్స పొందుతూ మృతి

బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. దీపూ చంద్ర దాస్ దారుణ హత్య మరవకముందే, రాజ్‌బర్ జిల్లాల్లో మరో హిందూ యువకుడిని గ్రామస్థులు కొట్టి చంపిన ఘటన వెలుగు చూసింది. నిన్న రాత్రి ఈ సంఘటన జరిగినట్లు స్థానిక మీడియా పేర్కొంది. రాజ్‌బర్ జిల్లాలోని పంగ్షా సర్కిల్‌లో ఈ దారుణం జరిగింది. 29 ఏళ్ల అమృత్ మొండల్ అలియాస్ సామ్రాట్‌పై బుధవారం రాత్రి గ్రామస్థులు దాడి చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

సామ్రాట్ అనుచరుడైన మహమ్మద్ సెలిమ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి పిస్టల్, షూటర్ గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, 'సామ్రాట్ బహిన్' పేరిట డబ్బులు వసూలు చేస్తూ, ఒక క్రిమినల్ గ్యాంగ్‌ను నడుపుతున్నాడు. అతనిపై హత్యా నేరం సహా రెండు కేసులు ఉన్నాయి. షేక్ హసీనా దేశం విడిచి వెళ్ళిన తర్వాత సామ్రాట్ కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్ళాడని తెలిపారు. ఇటీవలే గ్రామానికి చేరుకున్న సామ్రాట్, అదే గ్రామానికి చెందిన షాహిదుల్ ఇంటికి వెళ్లి డబ్బులు డిమాండ్ చేయడంతో కుటుంబ సభ్యులు గట్టిగా కేకలు వేశారు. దీంతో గ్రామస్థులు సామ్రాట్‌ను చుట్టుముట్టి దాడి చేయగా, అతని గ్యాంగ్‌లోని ఇతర అనుచరులు పారిపోయారు. మహమ్మద్ ఒక్కడు పోలీసులకు చిక్కాడని వారు తెలిపారు.

# ఆర్టికల్ 370 గోడను కూల్చేశాం

- మొదటి పేజి తరువాయి

శ్యామా ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించారు. అదే స్ఫూర్తితో మేం ఆర్టికల్ 370ని రద్దు చేయడంవల్ల జమ్మూ కశ్మీర్‌లోనూ భారత రాజ్యాంగం అమలవుతోంది' అని ప్రధాని పేర్కొన్నారు. 'భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ఆవిష్కరించిన సుపరిపాలన కేంద్ర, రాష్ట్ర స్థాయుల్లో సరికొత్త శిఖరాలను చేరుకుంది' అని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సాధించిన ప్రతి విజయాన్నీ ఒకే కుటుంబానికి ఆపాదిస్తూ వచ్చిన సంస్కృతిని మనం మరిచిపోకూడదని గుర్తు చేశారు. భారత రత్నాలైన వాజ్‌పేయీ, మదన్ మోహన్ మాలవీయలు దేశ అస్తిత్వాన్ని, ఐక్యతను, గౌరవాన్ని కాపాడారని, జాతి నిర్మాణంలో వారు చెరగని ముద్ర వేశారని కొనియాడారు. గురువారం వాజ్‌పేయీ, మాలవీయ, బిజిలీ పసీల జయంతి కావడంతో వారికి ప్రధాని నివాళులర్పించారు.

**జాతీయ నేతల ఘన చరిత్రను చెరిపేసే ప్రయత్నం**

వారసత్వ రాజకీయాల కారణంగా అనేక మంది జాతీయ నేతల కృషి కనిపించకుండా పోయిందని, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ అంబేద్కర్‌ల ఘన వారసత్వాన్ని చెరిపేసే ప్రయత్నాలు జరిగాయని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలనుద్దేశించి వ్యాఖ్యానించారు. అభద్రతా భావంతో రాజకీయ అస్పృశ్యతను కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు పెంచి పోషించాయని, భాజపాను అంటరాని పార్టీగా చూశాయని పేర్కొన్నారు. ఎన్డీయే అన్ని పార్టీలను గౌరవించిందని, కాంగ్రెస్ నేతలైన పీవీ నరసింహారావు, ప్రణబ్ ముఖర్జీలకు భారత రత్న ఇచ్చిందని, ములాయం సింగ్ యాదవ్, తరుణ్ గొగొయ్‌లను అత్యున్నత పురస్కారాలతో గౌరవించిందని తెలిపారు.

**వాజ్‌పేయీ విగ్రహం వద్ద ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

మాజీ ప్రధాని వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గురువారం దిల్లీలో నివాళులర్పించారు. వాజ్‌పేయీ స్మారక చిహ్నం 'సదైవ్ అటల్'వద్ద ఏర్పాటు చేసిన ప్రార్థనా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇంకా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**దిల్లీలో 'అటల్ క్యాంటీన్ల' ప్రారంభం**

దేశ రాజధానిలోని 11 ఎకరాల పార్కుకు అటల్ బిహారీ వాజ్‌పేయీ సద్భావనా ఉద్యాన్‌గా పేరు పెట్టారు. దిల్లీలో రూ.5కు భోజనం అందించే అటల్ క్యాంటీన్లను ముఖ్యమంత్రి రేఖా గుప్తా గురువారం ప్రారంభించారు. 100 క్యాంటీన్ల ద్వారా రోజూ లక్ష మందికి భోజనం అందించనున్నట్లు ఆమె తెలిపారు.

**65 అడుగుల ఎత్తు కాంస్య విగ్రహాలు**

ప్రధాని మోదీ ప్రారంభించిన 'రాష్ట్రీయ ప్రేరణా స్థల్' కొంత కాలం కిందటి వరకూ వ్యర్థాల పారబోత ప్రాంతంగా ఉండేది. గోమతీ నదీ తీరంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పుడు జాతీయ స్మారకం ఏర్పాటుతో పచ్చదనం వెల్లివిరుస్తోంది. దాదాపు 50వేల వృక్షాలను మియవాకీ పరిజ్ఞానం సాయంతో ఇక్కడ నాటారు. భాజపా ఆర్‌ఎస్‌ఎస్‌ల సిద్ధాంతకర్తలైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయీల 65 అడుగుల ఎత్తు కాంస్య విగ్రహాలను నెలకొల్పారు.

# జీహెచ్‌ఎంసీలో జోన్లు, సర్కిళ్లు పెంపు... తుది నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్: హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్‌ఎంసీ) స్వరూపం సమూలంగా మారిపోయింది. నగర పాలనలో కీలకమైన వార్డుల పునర్విభజన ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం తుది ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఉన్న 150 వార్డుల సంఖ్యను 300కి పెంచుతూ పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి (%హీూడఖణ%) శాఖ గురువారం తుది గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నగర శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడంతో ఈ విస్తరణ అనివార్యమైంది. ఈ నిర్ణయంతో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు జీహెచ్‌ఎంసీ పరిధి విస్తరించింది.

రాబోయే 2026-27 జాతీయ జనాభా గణనను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి పరిపాలనా సరిహద్దులను ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ గడువును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వార్డుల పునర్విభజన ప్రక్రియను వేగంగా పూర్తి చేసింది. ఏకీకృత పాలన, పన్నుల విధానం, మెరుగైన పౌర సేవలు అందించే లక్ష్యంతో "తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్" (%ఙజఖ=%) ఏర్పాటులో భాగంగా ఈ విస్తరణ చేపట్టారు. ఈ విలీనంతో జీహెచ్‌ఎంసీ విస్తీర్ణం సుమారు 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2,050 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. జనాభా కూడా 1.34 కోట్లకు చేరనుంది. దీంతో జీహెచ్‌ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించనుంది.

**అభ్యంతరాల స్వీకరణ, న్యాయపరమైన చిక్కులు**

డిసెంబర్ 9న ప్రభుత్వం 300 వార్డులతో ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసి, ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు ఆహ్వానించింది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌరుల నుంచి రికార్డు స్థాయిలో 5,945 అభ్యంతరాలు అందాయి. వీటిని పరిశీలించిన సాంకేతిక కమిటీ, పలు కీలక మార్పులకు సిఫార్సు చేసింది. ముఖ్యంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 'బాగ్ అంబర్‌పేట్', 'వనస్థలిపురం', 'మోండా మార్కెట్' వంటి చారిత్రక పేర్లను పునరుద్ధరించారు. కొన్ని చోట్ల సహజ సరిహద్దులైన నాలాలు, ప్రధాన రహదారులను పరిగణనలోకి తీసుకుని వార్డుల సరిహద్దులను సవరించారు. అయితే, ఈ ప్రక్రియను హడావుడిగా, అశాస్త్రీయంగా నిర్వహిస్తున్నారని, తమ ప్రాంతాలను అన్యాయంగా విభజించారని ఆరోపిస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లను విచారించిన ఉన్నత న్యాయస్థానం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243%+% ప్రకారం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక న్యాయస్థానాల జోక్యం పరిమితంగా ఉంటుందని స్పష్టం చేసింది. పునర్విభజన ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో ప్రభుత్వానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి.

**ప్రతిపక్షాల విమర్శలు, భవిష్యత్ కార్యాచరణ**

ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రక్రియపై బీఆర్ఎస్, ఏఐఎంఐఎం, బీజేపీ వంటి ప్రతిపక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశాయి. ఇది పూర్తిగా ఏకపక్ష, అప్రజాస్వామిక నిర్ణయమని, రాజకీయ లబ్ధి కోసమే తమకు పట్టున్న ప్రాంతాలను విడగొట్టేలా "గెర్రీమాండరింగ్" చేశారని ఆరోపించాయి. తాజా గెజిట్ నోటిఫికేషన్‌తో వార్డుల సరిహద్దులు ఖరారయ్యాయి. తదుపరి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్తగా ఏర్పడిన 300 వార్డులకు ఓటర్ల జాబితాను కేటాయించే ప్రక్రియను ప్రారంభిస్తుంది. పరిపాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కి, 30 సర్కిళ్లను 60కి పెంచే అవకాశం ఉంది. 2026 ఫిబ్రవరిలో ప్రస్తుత పాలకమండలి పదవీకాలం ముగియనుండటంతో, రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలు 300 వార్డులకు జరగనున్నాయి.

# నా పునర్నియామకంపై కేసీఆర్‌నే అడగండి..

- మొదటి పేజి తరువాయి

దురుద్దేశం ఉందని సిట్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభాకర్‌రావు పునర్నియామకానికి సంబంధించిన నోట్‌ఫైల్స్‌ను పరిశీలించి ఇప్పటికే వివరాలు సేకరించింది. అలాగే అప్పటి డీజీపీ మహేందర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్‌లుగా పనిచేసిన నవీన్‌చంద్, అనిల్‌కుమార్‌ల వాంగ్మూలాలను నమోదు చేసింది. ప్రభాకర్‌రావు నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికే రిపోర్ట్ చేసేవారని వారు సిట్‌కు చెప్పినట్లు సమాచారం.

## ప్రభాకర్‌రావు చుట్టే దర్యాప్తు కేంద్రీకృతం

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో శుక్రవారం ప్రభాకర్‌రావును వదిలేయాల్సి ఉండటంతో జూబ్లీహిల్స్ స్టేషన్‌లోని సిట్ కార్యాలయంలో గంటల కొద్దీ విచారణ కొనసాగింది. సిట్ సభ్యులు అంబర్‌కిశోర్ ఝా, విజయ్‌కుమార్ తదితరులు బృందాలుగా విడిపోయి విచారణ జరిపారు. ఇదే కేసులోని మిగిలిన నిందితులు రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్నను పిలిచి మరో విడత విచారించారు. వచ్చే నెల 16న జరిగే విచారణ సందర్భంగా సుప్రీంకోర్టులో నివేదిక సమర్పించాల్సి ఉన్నందున సమగ్ర వివరాల కోసం తాజా విచారణ చేపట్టారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో నెలకొన్న అంతరాలను పూరించే క్రమంలోనే మిగిలిన నిందితులను పిలిచి వాంగ్మూలాలు సేకరించారు. ముఖ్యంగా ఫోన్ అక్రమ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా వ్యాపారులు, ప్రైవేటు వ్యక్తులను బెదిరించిన కోణంలో ఈ విచారణ సాగినట్లు కనిపిస్తోంది. వేల మంది ఫోన్లను రహస్యంగా విన్న అనంతరం వారిని బెదిరించేందుకు ప్రభాకర్‌రావు ఎలాంటి ఆదేశాలు జారీ చేశారో ఆరా తీసినట్లు సమాచారం. ప్రతిఫలంగా వ్యక్తిగతంగా లబ్ధి పొందిన ఉదంతాలపై వివరాలు రాబట్టినట్లు తెలిసింది. ప్రభాకర్‌రావు కుటుంబ సభ్యులకు సంబంధించిన వ్యాపారానికి లబ్ధి చేకూర్చే క్రమంలో బెదిరింపులు జరిగాయా..? అన్న కోణంలోనూ ఆరా తీసినట్లు సమాచారం. ప్రభాకర్‌రావు సమీప బంధువు రవీందర్‌రావునూ విచారించారు. ఓ స్థిరాస్తి వ్యాపారితో నెలకొన్న వివాదానికి సంబంధించి ఆయన్ని విచారించినట్లు తెలిసింది. అలాగే ఎమ్మెల్యేలకు ఎర కేసు నిందితుడు నందకుమార్‌ను పిలిచి వాంగ్మూలం నమోదు చేశారు. నందకుమార్ ఫోన్‌నూ గతంలో ప్రభాకర్‌రావు బృందం అక్రమంగా ట్యాప్ చేసినట్లు వెల్లడైన నేపథ్యంలోనే ఆయనను పిలిచారు. మొయినాబాద్ ఫాంహౌస్‌లో ఎమ్మెల్యేలకు ఎర కేసుకు సంబంధించిన ఆడియోలు, వీడియోలు బహిర్గతం కావడం వెనక గల కారణాలపై నందకుమార్ నుంచి వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలోనే ప్రభాకర్‌రావు చుట్టూ ఉచ్చు బిగించే దిశగా సిట్ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది.

## కిలిమంజారో పర్వతంపై విషాదం.. హెలికాప్టర్ కూలి ఐదుగురి మృతి

- మొదటి పేజి తరువాయి

ప్రాణాలు కోల్పోయారు. అనారోగ్యంతో బాధపడుతున్న పర్యాటకులను రక్షించేందుకు వెళ్లిన హెలికాప్టర్ బరాఫు క్యాంప్ వద్ద కూలిపోయింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురూ మరణించినట్లు టాంజానియా సివిల్ ఏవియేషన్ అథారిటీ (ఎజూూా) ఇవాళ ఒక ప్రకటనలో వెల్లడించింది. మృతుల్లో ఇద్దరు చెక్ రిపబ్లిక్ దేశానికి చెందిన పర్యాటకులు, ఒక జింబాబ్వే పైలట్, ఒక టాంజానియా డాక్టర్, మరో స్థానిక పర్వత గైడ్ ఉన్నారని పోలీసులు గుర్తించారు. ఇద్దరు చెక్ రిపబ్లిక్ పర్యాటకులకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు ఈ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. టాంజానియాకు చెందిన ఒక సంస్థకు చెందిన ఎయిర్‌బస్ ఎ125 హెలికాప్టర్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు కిలిమంజారో ప్రాంతీయ పోలీస్ కమాండర్ సైమన్ మైగ్వా తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఆఫ్రికాలోనే అత్యంత ఎత్తైన పర్వతమైన కిలిమంజారో, ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, పర్వతారోహకులను ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు టాంజానియా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగానే కిలిమంజారో పర్వతంపై కేబుల్ కార్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో అధికారులు ప్రకటించారు. పర్యాటకులు సులభంగా పర్వత ప్రాంతాలకు చేరుకునేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.

## ఓటు వేస్తే కారు, బంగారం, థాయ్‌లాండ్ ట్రిప్!

సాధారణంగా ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ నాయకులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వివిధ రకాల హామీలు ఇస్తుంటారు. అయితే, పుణే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు ఇస్తున్న హామీలు మాత్రం ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. పుణే మున్సిపల్ ఎన్నికలకు మరో మూడు వారాల గడువు ఉండటంతో అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు పలువురు ఖరీదైన కానుకలు, ఉచితాలను ప్రకటిస్తున్నారు. కొందరు అభ్యర్థులు పట్టుచీరలు, బైక్‌లు, లగ్జరీ కార్లు, బంగారు ఆభరణాలు, విదేశీ ట్రిప్పులు వంటి ఆఫర్లు ఇస్తున్నారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఓట్ల కోసం లక్కీ డ్రాలు నిర్వహిస్తున్నారని కూడా ప్రచారం జరుగుతోంది. పుణే మున్సిపల్ ఎన్నికలు జనవరి 15న జరగనున్నాయి. ఒక వార్డులో ఓ సీనియర్ నేత మహిళలను ఆకర్షించేందుకు కొన్ని గజాల భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇందుకోసం లక్కీ డ్రా నిర్వహిస్తున్నారని సమాచారం. మరో అభ్యర్థి నూతన దంపతులకు థాయ్‌లాండ్ ట్రిప్పును ఆఫర్ చేస్తుండగా, మరికొన్ని వార్డుల్లో లక్కీ డ్రా పేరుతో బైక్‌లు, ఎస్‌యూవీలు, బంగారు ఆభరణాలు ఇస్తున్నారని తెలుస్తోంది. ఇంకొన్ని వార్డుల్లో కుట్టుమిషన్లు, సైకిళ్లు పంపిణీ చేసినట్లు సమాచారం. అయితే, అభ్యర్థుల ఖర్చుపై నిఘా పెట్టాలని పలువురు సూచిస్తున్నారు.

## కేసీఆర్ కుటుంబం తెలంగాణకు శని

తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు" అని విమర్శించారు. ఈ విషయాలను ఆధారాలతో సహా బయట పెట్టింది తానేనని చెప్పారు. ఏపీ మాజీ సీఎం జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో ప్రజలకు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పట్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిపించానని బండి సంజయ్ గుర్తు చేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ పాత్ర పూర్తిగా ద్రోహపూరితమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వెలుగులోకి వస్తున్న అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని లేవనెత్తుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం స్కాం నుంచి తప్పించుకునేందుకే కొత్త ఇష్యూ తీసుకొచ్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ కుటుంబం మొత్తం తెలంగాణకు భారంగా మారిందని బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ కుమారుడు కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం" అని స్పష్టం చేశారు.

ఇదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యల్ని కూడా బండి సంజయ్ తప్పుబట్టారు. "ఎవరి మీద విమర్శలు చేసినా మాటల తీరులో సంయమనం ఉండాలి. రేవంత్‌రెడ్డి మాట్లాడిన భాష సరైనది కాదు. ఇలాంటి మాటలు చివరకు ఆయన్నే నష్టపరుస్తాయి" అని సూచించారు. హిందూ ధర్మం ప్రతి వ్యక్తి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటుందని తెలిపారు. గతంలో కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు తాము ఖండించామని, ఇప్పుడు సీఎం రేవంత్ కూడా తన మాటలపై పునరాలోచన చేసుకోవాలని సూచించారు.

## ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- మొదటి పేజి తరువాయి

పరిఢవిల్లాలని ప్రార్థించారు. ఉక్రెయిన్‌లో ఆయుధాల హోరు నశించి శాంతి పునరుద్ధరణ జరగాలని అభిలషించారు. నిరుపేదల అంతులేని వ్యథను అంతం చేసేందుకు భగవంతుడు తన ప్రతినిధిని పంపుతాడన్న నమ్మకాన్ని పునరుద్ఘాటించారు. పోప్ హోదాలో తొలిసారిగా ప్రసిద్ధ సెయింట్ పీటర్స్ బాసిలికా చర్చిలో జరిగిన అర్ధరాత్రి ప్రార్థన (మిడ్‌నైట్ మాస్) వేడుకల్ని ఉద్దేశించి పోప్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గాజా ప్రజలు అనుభవిస్తున్న తీవ్ర వెతలను స్మరించుకున్నారు.

గాజా ప్రజలు గడచిన కొన్ని వారాలుగా ఎడతెగని వాన, చలిగాలుల తాకిడికి గురై అంతులేని బాధలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న ఎన్నో సంఘర్షణల్ని కేవలం చర్చల ద్వారా పరిష్కరించుకోగలమని అభిప్రాయపడ్డారు. 'గాజాలో కొన్ని వారాలుగా ఎడతెగని వానలకు, చలిగాలులకు గజగజ వణుకుతున్న గుడారాలను ఎలా మరువగలం. తమ సొంత నగరంలోనే ఇల్లులేని అనాథలుగా తాత్కాలిక షెల్టర్లలో కాలం వెళ్లదీస్తున్న వారిని ఎలా మరువగలం' అని ప్రశ్నించారు. కల్లోలం నుంచి శాంతి ఉద్భవించాలంటే సంప్రదింపులే మార్గమని నొక్కి చెప్పారు. బాసిలికా చర్చిలో పోప్ లియో-14 తొలి క్రిస్మస్ ప్రసంగం వినడానికి వేల మంది గుమిగూడారు. క్రీస్తు జన్మస్థలమైన బెత్లెహేంలో వేల మంది క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్యాథలిక్ మతగురువైన కార్డినల్ పియె బటిస్టా.. జెరూసలెం నుంచి బెత్లెహేం వరకూ సాగిన ఊరేగింపును ప్రారంభించి క్రిస్మస్ వేడుకలకు శ్రీకారం చుట్టారు. వేలాదిగా గుమిగూడిన క్రైస్తవులను, ముస్లింలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. 'మనందరం కలిసికట్టుగా ఉందాం. బెత్లెహేం నుంచి వచ్చే వెలుగు ప్రపంచానికి కాంతినివ్వాలి' అని పేర్కొన్నారు. పాలస్తీనాలోని వెస్ట్‌బ్యాంకు ప్రాంతంలో బెత్లెహేం ఉంది. ఈ నగరంలో అధిక సంఖ్యాకులైన ముస్లింలకు అక్కడికి వచ్చే క్రైస్తవ పర్యాటకులవల్లే ఉపాధి లభిస్తుంది. అయితే యుద్ధం కారణంగా పర్యాటకుల సంఖ్య భారీగా తగ్గిపోవడంతో వారి జీవనోపాధికి ఆటంకం ఏర్పడింది. బ్రిటన్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. జీవన వ్యయం పెరిగిపోవడంవల్ల తలెత్తిన సంక్షోభ పరిస్థితి నుంచి దేశ ప్రజలకు ఊరట కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు.

## జనగణన తొలి విడతకు రంగం సిద్ధం

- మొదటి పేజి తరువాయి

విడతలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలోని ఇళ్ల వివరాలను సేకరించనున్నారు. దీన్ని 'గృహాల లిస్టింగ్, గణన' ప్రక్రియ అంటారు. యావత్ దేశంలోని ఇళ్ల వివరాలను ఎలా సేకరించాలి? ఇందుకోసం ఏ విధమైన మార్గదర్శకాలను అనుసరించాలి? మానవ వనరులను ఎలా మోహరించాలి? అనే దానిపై ప్రీ-టెస్ట్‌లో ముమ్మర కసరత్తు చేశారు. పారదర్శకంగా ఇళ్ల వివరాల సేకరణకు అనుసరించాల్సిన మార్గాలపై అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, ఉప జిల్లాల స్థాయిలోని అధికార వర్గాలతో లోతుగా చర్చించారు. ఇళ్ల సమాచారాన్ని సేకరించడానికి లక్షలాది మానవ వనరులను మోహరించడంపైనా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేశామని అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబరు ప్రారంభంలోనే ప్రీ-టెస్ట్ ముగిసిందని తెలిపాయి. దీన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరినీ భారతదేశ రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ అభినందించారని పేర్కొన్నాయి.

**తొలి విడతకు కార్యాచరణ ప్రణాళిక**

'గృహాల లిస్టింగ్, గణన' కోసం ఏప్రిల్ నుంచి దేశంలోని ప్రతీ ఇంటిని క్షేత్రస్థాయి సిబ్బంది ఎలా చేరుకోవాలి? ఇంటి యజమానులను ఏయే ప్రశ్నలు అడిగి, ఎలాంటి సమాచారం సేకరించాలి? మొబైల్ యాప్‌ను ఎలా వాడాలి? డిజిటల్‌గా సమాచారాన్ని నమోదు చేసే క్రమంలో దోహదపడే భద్రతా ఫీచర్లు ఏమిటి? సిబ్బందిని రాష్ట్ర, జిల్లా, ఉప జిల్లా స్థాయుల్లో ఎలా వినియోగించాలి? అధికారులు ఎలా సమన్వయం చేసుకోవాలి? అనే అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవడానికి ఇటీవలే జరిగిన ప్రీ-టెస్ట్ ప్రక్రియ దోహదపడిందని అధికార వర్గాలు తెలిపాయి.

**ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఆర్‌జీఐ కీలక నిర్ణయాలు**

ప్రీ-టెస్ట్ సందర్భంగా చాలా అంశాలపై ఫీడ్‌బ్యాక్‌ను సేకరించారు. అన్ని స్థాయిల అధికారులు తమ ఫీడ్‌బ్యాక్‌ను ఇచ్చారు. వాటన్నింటిపై అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సెన్సస్ డైరెక్టర్ల సమక్షంలోనే సమీక్ష జరిగింది. అందరి నుంచి సలహాలు, సూచనలను స్వీకరించారు. 'గృహాల లిస్టింగ్, గణన' ముగిశాక రెండో విడత జనగణన మొదలవుతుంది. ఇందులో భాగంగా మనదేశంలోని మంచుమయ ప్రాంతాల్లో జనాభా లెక్కల ప్రక్రియను 2026 సెప్టెంబరు నుంచి అక్టోబరు 1 వరకు నిర్వహిస్తారు. మంచుమయ ప్రాంతాల జాబితాలో జమ్ముకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ ఉన్నాయి. దేశంలోని అన్ని ఇతర ప్రాంతాల్లో జనగణన 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 వరకు జరుగుతుంది.

# చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి టెంపుల్ గోశాలకు లోడు గడ్డి బహుమానం

- తండ్రి జ్ఞాపకార్థం గోవులకు గడ్డి దానం
- గోశాలకు ట్రాక్టర్ లోడ్ గడ్డిదానం చేసిన గావిండ్ల శివశంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు



**సి కే న్యూస్ షాద్ నగర్,:డిసెంబర్ 25:**తండ్రి జ్ఞాపకార్థం గోశాలలోని గోవులకు గడ్డి దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు కీ!!శే గావిండ్ల కృష్ణయ్య గారి జ్ఞాపకార్థం,వారి కుమారుడు కోడలు గావిండ్ల శివశంకర్ గౌడ్. ధర్మపత్ని గావిండ్ల చంద్రకళ,జి. శివశంకర్ గౌడ్, హారిక మరియు వారు వారసులు మేధా శ్రీ, విధున్ గౌడ్ గార్లు చౌడమ్మగుట్ట శ్రీ విరాంజనేయ స్వామి టెంపుల్ సోలిపూర్ నందు గోవులకు ఈ రోజు ట్రాక్టర్ లోడ్ గడ్డిని దానము చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి దేవాలయ కమిటీ తరపున మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, దేవాలయం అర్చకులు రాఘవేందర్ చారి పంతులు, ప్రమోద్ పంతులు, శంకర్ గౌడ్,
సింగపాగ లక్ష్మయ్య మాజీ వార్డు సభ్యులు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూ స్మశాన వాటికలో రెండు రూముల నిర్మాణానికి భూమి పూజ

- వేగంగా అభివృద్ధి పనులు చేస్తున్న పట్టణ గాండ్ల కులస్తులు



**పలమనేరు,డిసెంబర్ 25 సి కె న్యూస్:**పట్టణంలోని గొబిళ్ల కోటూరు దారిలో నిరాధారణకు గురైన హిందూ స్మశాన వాటికను వినియోగంలోకి తేవడానికి పలమనేరు పట్టణ గాండ్ల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి, పునరుద్ధరణ పనులు వేగవంతం అయ్యాయి. ఇందులో భాగంగా స్మశాన వాటికలో రెండు రూముల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు గురువారం జరిగింది. వివరాలు..... గత దశాబ్దాల కాలంగా పాతపేటకు చెందిన గాండ్ల కులస్థులతో పాటు మరి కొన్ని కులాల వారు ఈ స్మశాన వాటికను దహన క్రియలకు ఉపయోగించుకొంటున్న విషయంతెలిసిందే.మున్సిపాలిటీ పరిధిలోని ఈ స్మశాన వాటిక స్థలం నిరాదరణకు లోనై భారీ పిచ్చి మొక్కలతో నిండిన వాటిని తొలగించే పనులు,కొందరి కులస్థుల సాంప్రదాయం ప్రకారం మృతదేహం కాలే%శీ%దుకు అవసరమైన భారీ షెడ్ పునరుద్ధరణ పనులు,సత్య హరిచంద్రుని నూతన ఆలయ నిర్మాణం,నీటి మోటార్ బోరును వినియోగ%శీ%లోకి తెస్తున్న పనులు గత రెండు వారాలుగా ముమ్మరంగా జరుగుతున్నది.దీంతో పాటు స్మశాన వాటికలో దహన క్రియలు పిదప స్నానాలకు,ఫ్రీజర్ పెట్టె ఉంచేందుకు అవసరమైన రూములకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ గాండ్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు రిటైర్డ్ తాసిల్దార్ అమరేంద్ర బాబు,వ్యాపారవేత్త బాబు,కౌన్సిలర్ కోదండరామయ్య, ఏ.ఆర్.కుమార్,కె వి.ఎస్.ట్రాన్స్పోర్ట్ అధినేత శ్రీనాథ్,సుబ్రమణ్యం శెట్టి,బాబు,టి. కె.షణ్ముఘం,సురేష్,జె.సి.రవి,మూర్తి, కేశవ,మండి పళని,బాలు,రవి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అటల్ బీహార్ వాజ్పై శతజయంతి ఉత్సవం

- సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్




**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అటల్ బీహార్ వాజ్పాయ్ శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు అందజేసిన గ్రామ సర్పంచ్ బి సు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ ఈరోజు అటల్ బీహార్ వాజ్పేయి గారు చేసిన కృషితోనే గ్రామాలకు రోడ్లు విద్యార్థులకు చదువు ఉచితంగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణాలు ప్రతి పేద ప్రజలని అభివృద్ధి చేయడమే దిశగా ఆయన వేసిన అడుగులు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు యాస ఇంద్రారెడ్డి మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి బిజెపి జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి గుజ్జ సోమ నరసయ్య బండారి సత్యనారాయణ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చ గిరి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య బిజెపి నాయకులు బబ్బురి శివలింగం సూర్య బొజ్జ పవన్ కారోబార్ కూరేళ్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ లో క్రీస్తు జయంతి వేడుకలు

రెవరెండ్ ఫాదర్ జోజి బాబు



**సి కె న్యూస్ డిసెంబర్ 25 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ పునీత అంతోని వారి దేవాలయంలో విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ ఆరోగ్య జోజి బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది.
ఈ క్రిస్మస్ పర్వ దినానికి ముఖ్య అతిథులుగా రెవరెండ్ ఫాదర్ విజయపాల్ రెడ్డి, మాచర్ల నవీన్ ఫాదర్ హాజరైనర్.
ఇద్దరు ఫాదరులు క్రైస్తవ భక్తుల ఉద్దేశించి మాట్లాడుతూ, యోహాను సువార్త అధ్యాయం 14,15,16 వచనాలలో చెప్పిన విధంగా మానవాళి రక్షణకై గొప్ప బాల యేసు మనకు జన్మించాడని, ప్రతి వాళ్ళ కుటుంబాలకు ఇతను లోక రక్షకుడు, ఇతడు జన్మించిన మానవాళి పరిచర్యలకు దగ్గరగా ఉండాలని, భిన్నత్వంలో ఏకత్వం, ప్రపంచం అంతటికీ చాటి చెప్పాడు, అదే నిజమైన క్రిస్మస్ పర్వదినం.క్రిస్మస్ అనేది ప్రతి కుటుంబాలలో ఉంటుందని ,ఈ పర్వదినం నేషనల్ లోనే కాదు, ఇంటర్నేషనల్ లో కూడా జరుపుకుంటారు.మనకు తెలిసిన 195 దేశాల్లో ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.ఇది మనకిచ్చిన భగవంతుని బహుమానం.మనమందరం ఈ పండుగను జరుపుకోవడం జరుగుతుంది.బైబుల్లో కూడా 328 ప్రవేశనలు తెలియపరచి గొప్పనైన ఈ బాల యేసు జన్మ వృత్తాంతం చేసుకోవడం అయినది.అది మన అందరి అదృష్టం.ఒకరు మనకు ఏమి చేశారనేది కాదు మనం ఇతరులకు ఏమి చేయాలన్నది మనం ఆలోచించాలని,మనం తెలుసుకోవాలి ,అదేవిధంగా యోహాన్ సువార్త 10వ అధ్యాయంలో బాల యేసు మానవాళికి సమృద్ధిగా జీవనాధారం ఇచ్చాడని , ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న ఈ బాల యేసు జన్మదినం .మనం ఈ చిన్నారి బాల యేసు పండుగను కొనియాడుతున్నాం.బాల యేసు రాక మన మానవాళి కష్టాలు నష్టాలు తొలగిపోవాలని, బాల యేసు జన్మించినాడు.మనమందరం ఒకరినొకరు ప్రేమించుకోవాలి, ఇతరుల ఎడల ఎక్కువగా ప్రేమ చూపించాలి, క్రీస్తు జన్మించిన తర్వాత క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం ఏర్పడిందని అందరూ గుర్తుంచుకోవాలి అన్నారు.తదనంతరం ఫాదర్ జైపాల్ రెడ్డి ,నవీన్ ఫాదర్ క్రిస్మస్ కేకును కట్ చేసి నారు . తదనంతరం, కొత్తగా ఎన్నికైన ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, ఉపసర్పంచ్ కొంతం కొమరమ్మ, వార్డు మెంబర్లను సన్మానించినారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు, విచారణ గురువులు పాస్టర్ ఆరోగ్య జోజి బాబు, పాస్టర్ కమలాకర్ ,పునీత అంతోని వారి దేవాలయం సంఘ వార్డు మెంబర్లు, ప్రజలు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో. కీర్తిశేషులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ 101 వ జయంతి.

రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ సౌజన్యంతో విద్యార్థులకు 10 సైకిల్లు పంపిణి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25.**భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్పేయి గారి 101 వ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం, మరియు బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ ఏలే చంద్రశేఖర్ సౌజన్యంతో మండలంలోని 10 గ్రామాల్లో గల నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గంధం మల్ల ఆనంద్ గౌడ్ హాజరైనారు. వారు మాట్లాడుతూ వాజ్పేయి గారిసేవలను కొనియాడారు. ఈ మండలంలో చంద్రశేఖర్ సౌజన్యంతో పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం ఎంతో శుభ పరిణామం అని, ఈ మంచి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ నేను మాజీ ప్రధాని భారతరత్న వాజ్పేయి గారి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, మంద నరసింహ అశోక్ రెడ్డి, రాస వెంకట్, రాములు, ఆనందు, శ్రీనివాస్, , రామ నర్సు, మండల నాయకులు పదాధికారులు నాగరాజు, దయాకర్ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు, ఉప సర్పంచ్లు, నాయకులు , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నివాసంలో క్రిస్మస్ వేడుకలు...



- శానిటేషన్ సిబ్బందికి నూతన దుస్తులు ప్రేమ విందు...
- 40 మందికి నూతన వస్త్రాలు అందజేసిన ముఖ్య అతిథులు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 25,**చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు అక్కరపు రత్నకుమార్ నివాసంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రుద్రంపూర్ ఉమ్మడి పంచాయతీ మాజీ ఎంపిటిసి సుందరి బాయామ్మ జే ఏ ఓ , టీ జి ఎన్ పి డి సి ఎల్ జ్యోతి , గోపికృష్ణ ఫిజికల్ డైరెక్టర్ కె ఎస్ ఎం , ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వారు పాల్గొన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా 40 మంది శానిటేషన్ సిబ్బందికి నూతన వస్త్రములు ముఖ్య అతిథులచే పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా అందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ సర్వ మానవాళికి ప్రేమ కరుణ దయ నేర్పించే జీసస్ పుట్టుక మాత్రమేనని అటువంటి మహనీయుడి పుట్టినరోజు సందర్భంగా వారితో పాటు కొందరికి వస్త్ర దానం ప్రేమ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్న కుమార్ పద్మాలకు అభినందనలు తెలియజేసిన ముఖ్య అతిథులు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ కలిగి ఉండాలని అందరితో మంచిగా కలిసిమెలిసి ప్రేమానురాగాలు తో ఉండడమే నాకు ఇష్టమని నేనొక్కడినే క్రిస్మస్ పండగ సందర్భంగా సంతోషంగా ఉంటే కాదని నాకున్న దాంట్లో నలుగురిని సంతోషపెట్టి ఒక్కరోజైనా ఆనందంగా ఉంచాలని ఆలోచనతో గత కొన్ని సంవత్సరాలుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని మాకు ఉన్నదాంట్లోనే కొంతమందికి వస్త్ర దానం చేయడం మాకు మనసు తృప్తినిస్తుందని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని ఏసుక్రీస్తు వారు తెలియజేసారని అటులనే మేము కూడా మా తోటి వారితో ప్రేమతో మెలగాలని అందరం ఒకటే అన్న సాంకేతిక తో అందరితో కలిసి మేము కూడా ప్రేమ విందులో పాల్గొంటామని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# యేసుక్రీస్తు భోదలు సర్వమానవాళికి ఆదర్శం...

కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని...
చర్చీలను సందర్శించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నేతలు....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 25,**చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెయింట్ పీటర్ చర్చి పాస్టర్ అనిల్ బాబు సెక్రటరీ రవి రత్నరాజు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు . వాక్యోపదేశాన్ని జాన్ వెస్లీ భక్తులనుదేశించి ప్రసంగించినారు. క్రిస్మస్ సందర్భంగా రుద్రంపూర్ సెంట్ పీటర్స్ చర్చి ప్రాంగణంలోకి ఉదయకాలమే చేరుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా పాస్టర్ అనిల్ బాబు ఎమ్మెల్యే కూనంనేని కి ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి మండలం పరిసర గ్రామాల్లోని పలు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని క్రైస్తవ కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడమేనన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చీల అభివృద్ధికి సహకరిస్తానని, చర్చీల పాస్టర్ల సంక్షేమకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని సూచించారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకుపాస్టర్ లకు ఆయన అభినందనలు తెలిపారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరస్వామి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, చర్చి కమిటీ సభ్యులు వున్నారు.



# భారతరత్న అటల్ బిహారీ వాజ్పాయ్ 101 వ జయంతి వేడుకలు.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25.**భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్పేయి గారి 101 వ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం, మరియు బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ ఏలే చంద్రశేఖర్ సౌజన్యంతో మండలంలోని 10 గ్రామాల్లో గల నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గంధం మల్ల ఆనంద్ గౌడ్ హాజరైనారు. వారు మాట్లాడుతూ వాజ్పేయి గారిసేవలను కొనియాడారు. ఈ మండలంలో చంద్రశేఖర్ సౌజన్యంతో పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం ఎంతో శుభ పరిణామం అని, ఈ మంచి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ నేను మాజీ ప్రధాని భారతరత్న వాజ్పేయి గారి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, మంద నరసింహ అశోక్ రెడ్డి, రాస వెంకట్, రాములు, ఆనందు, శ్రీనివాస్, , రామ నర్సు, మండల నాయకులు పదాధికారులు నాగరాజు, దయాకర్ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు, ఉప సర్పంచ్లు, నాయకులు , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు నిలువుటద్దం ముద్దసాని నర్సింహారెడ్డిలిగారు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామం.

సమాజంలో పుట్టిన ప్రతి మనిషి తనకంటూ ఒక గుర్తింపు కోరుకుంటాడు. కానీ, కొందరు మాత్రమే తమ నిస్వార్థ సేవతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. మొగిలిపాక గ్రామ ముద్దుబిడ్డ కీ?శే? ముద్దసాని నర్సింహారెడ్డి గారు అటువంటి అరుదైన కోవకు చెందిన వ్యక్తి. ఆయన జీవితం నిరాడంబరతకు, మానవత్వానికి ఒక నిదర్శనం.

గ్రామమే ప్రాణంగా.. ప్రజలే బంధువులుగా..

నర్సింహారెడ్డి గారి జీవనశైలి చాలా సాదాసీదాగా ఉండేది, కానీ ఆయన ఆలోచనలు మాత్రం ఎంతో ఉన్నతమైనవి. నేటి కాలంలో “నేను, నా కుటుంబం” అనే స్వార్థం పెరిగిపోతున్న తరుణంలో, ఆయన “మొగిలిపాక గ్రామం నా ఇల్లు – గ్రామ ప్రజలు నా కుటుంబ సభ్యులు” అనే సిద్ధాంతంతో బతికారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా, అది తన సొంత ఇంటి సమస్యగా భావించి అండగా నిలబడడం ఆయన గొప్పతనానికి నిదర్శనం.


సమస్యల్లో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం కంటే “ నేనున్నాను “ అనే భరోసా చాలా అవసరం. నర్సింహారెడ్డి గారు ప్రజలకు ఆ ధైర్యాన్ని ఇచ్చి కొండంత అండగా ఉండేవారు. ప్రజల సమస్యలు తీరే వరకు వారి వెంటే ఉండి పోరాడే నిఖార్సయిన వ్యక్తిత్వం ఆయనది. అందుకే కులమతాలకు, వర్గాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ ఆయనను ఒక కుటుంబ సభ్యునిగా , ఒక బంధువుగా మరియు అన్నగా, ఒక తండ్రిగా గౌరవించుకునేవారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం మన గ్రామానికి తీరని లోటు.

ఇలాంటి ఒక మహనీయుడికి మనం ఇచ్చే నిజమైన గౌరవం ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించడమే కాదు, ఆయన నడిచిన బాటలో నడవడం.

“తన పనిని కొంత మానుకొని – సమాజం కోసం, పరుల కోసం పని చేయాలనే” ఉన్నతమైన ఆలోచనను అలవరుచుకోవడమే మనం ఆయనకు అర్పించే ఘనమైన నివాళి.

ఆయన జీవన శైలిని స్ఫూర్తిగా తీసుకుని, తోటివారికి సహాయపడే గుణాన్ని పెంచుకున్నప్పుడే ఆయన ఆత్మకు పరిపూర్ణమైన శాంతి కలుగుతుంది.

మనుషులు వస్తుంటారు, పోతుంటారు. కానీ నర్సింహారెడ్డి గారి వంటి వారు వదిలి వెళ్ళిన జ్ఞాపకాలు, చేసిన సేవలు తరతరాల వరకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా జరగనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆయన ఆశయాలను మరోసారి గుర్తు చేసుకునే సందర్భం. నిస్వార్థ సేవ, మానవత్వం మరియు సామాజిక బాధ్యత కలిగిన నరసింహారెడ్డి గారీ వ్యక్తుల చరిత్ర ఎప్పటికీ పదిలంగా ఉంటుంది.




# కొరివి వీరభద్ర స్వామిని దర్శించుకున్న రామిశెట్టి కుటుంబ సభ్యులు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 25, జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన రామిశెట్టి వీరయ్య కళావతి దంపతుల పెద్ద కుమారుడు రామిశెట్టి వంశీ కళ్యాణి దంపతుల కుమార్తె రుద్విక పుట్టేవెంట్రుకలమహబూబాద్ జిల్లా కొరివి మండలం కొరివి వీరభద్ర స్వామి ఆలయం నందు పుట్టేవెంట్రుకల కార్యక్రమం అనంతరం స్వామివారిని దర్శించుకొని బోనాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్న కుటుంబ సభ్యులు తేనేటివిందులో బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారుద

# మానవాళి పాప విమోచన కోసమే, భూలోకానికి వచ్చాడు ఏసుక్రీస్తు

- పాస్టర్ రాజశేఖర్



డిసెంబర్ 25 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట / క్రిస్మస్ అనేది కేవలం పండగ కాదు ప్రభు ఏసుక్రీస్తు జన్మ ద్వారా ప్రపంచానికి క్రీస్తు ఇచ్చిన ప్రేమ, కరుణ, త్యాగం, సందేశం, మానవాళి పాప విమోచన కోసం 2వేల సంవత్సరాల క్రితం ఈ లోకానికి యేసుక్రీస్తు వచ్చారని క్రిస్మస్ అంటే యేసు క్రీస్తు ప్రభువును ఆరాధించడమే క్రిస్మస్ పండుగని పాస్టర్ రాజశేఖర్ అన్నారు, మండల కేంద్రం లోని పొలంపల్లి గ్రామం లో గల చర్చ్ లో క్రిస్మస్ సందర్భంగా వెడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పాపములో కూరుకుపోయిన వారిని వెతికి రక్షించేందుకు ఆయన ఈ లోకానికి వచ్చాడన్నారు,మనకు శాంతి సమాధానం నెమ్మది దయచేసే గొప్ప దేవుడు నా యేసు క్రీస్తు ప్రభువు అని ఆయన అభివర్ణించారు. ఈ క్రిస్మస్ వేళలో ఆయన ప్రేమను చాటెవారంగా మనమంతా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం క్రిస్మస్ స్కిట్స్ కొరియోగ్రఫీ లతో చిన్నారులు ఆకట్టుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పాస్టర్ రాజశేఖర్ ను శాల్వతో సన్మానం చేసారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మసాయిపెట్ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, కాషాబోయిన శ్రీనివాస్, అన్నం ఆంజనేయులు, బల్ రెడ్డి, మండల్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, ప్రకాష్,మరియు చర్చ్ సభ్యులు కుమ్మరి. వెంకట్, జోసెఫ్, పీటర్, అకుల, నరేష్, బాలయ్య,ఇస్సాకు, రమేష్, పీటర్, పౌలు, గోపి మరియు అధిక సంఖ్యలో విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు,

# శ్రామిక వర్గ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం




- గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు! గ్రామాలు సుభిక్షంగా ఉంటే దేశం బావుంటుంది!
- పినపాక ప్రభాకర్, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్
- టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బంటారం సుధాకర్ గౌడ్ ఆద్వర్యంలో కార్యక్రమం

సి కే న్యూస్ షాద్ నగర్:డిసెంబర్ 25:రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజక వర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో శ్రామిక వర్గం నుండి టూ వీలర్ మెకానిక్లు సర్పంచ్ లుగా, డిప్యూటీ సర్పంచులుగా మరియు వార్డ్ సభ్యులుగా విజయం సాధించారు.. వీరికి టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బంటారం సుధాకర్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ హాజరైనారు.. వృతి రీత్యా ద్వి చక్ర వాహనాల మెకానిక్లుగా శ్రామిక వర్గం నుండి పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా ఆనంద దాయకమని, ఎన్ని ఉన్నా మనం వచ్చిన దారిని, మనకు అన్నం పెట్టిన వృత్తిని మరవరాదనారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మహాత్మా గాంధీ చెప్పినట్లు “గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు” అంటే భారతదేశ భవిష్యత్తు గ్రామాలలోనే ఉందని, అవి దేశానికి వెన్నెముక వంటివని, అవి సంస్కృతి, సంప్రదాయాలకు కేంద్రాలుగా వ్యవసాయం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మరియు ఆహార భద్రతకు దోహదపడే విధంగా చేస్తాయని అన్నారు. అందుకే గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే దేశం బావుంటుందని అన్నారు. గ్రామీణ అభివృద్ధి దేశాభివృద్ధికి కీలకం అని పేర్కొన్నారు. అందుకే గ్రామాల అభివృద్ధి కి నిస్వార్థం తో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. తోటి కార్మికుల పట్ల సేవా గుణంతో, వారి సమస్యలపై కోడా మీ కృషి ఉండాలని కోరారు..

ఈ సందర్భంగా విజయం సాధించిన ప్రజాప్రతినిధులు నాగులపల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, శేరిగూడెం డిప్యూటీ సర్పంచ్ మల్లాయగారి గోవర్ధనరెడ్డి, అప్పిరెడ్డి గూడెం డిప్యూటీ సర్పంచ్ ప్రభాకర్, చించోడు నుండి వార్డు మెంబెర్ యాదగిరి, చౌలపల్లి వార్డు మెంబెర్ మహేష్, ఎల్కగూడ వార్డు మెంబెర్ విష్ణు, కేశంపేట వార్డు మెంబెర్ మహేష్ , బాలానగర్ వార్డు మెంబెర్ రమేష్ నాయక్ లను పూల మాలలు శాల్వాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు.

ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బంటారం సుధాకర్ గౌడ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి భాస్కర్, కోశాధికారి రాజేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు కుమార్, సత్యం, వహీద్, సాయి, మల్లేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుక ఘనంగా పొలంపల్లిలో పాస్టర్ రాజశేఖర్



డిసెంబర్ 25 (సీ కే న్యూస్) చేగుంట :మానవాళి పాపకోసం 2వేల సంవత్సరాల క్రితం ఈ లోకానికి వచ్చిన యేసు క్రీస్తు ప్రభువును ఆరాధించడమే క్రిస్మస్ పండుగని పాస్టర్ రాజశేఖర్ అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని పొలంపల్లి గ్రామంలో గల చర్చ్ లో, క్రిస్మస్ సందర్భంగా వెడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ పాపములో కూరుకుపోయిన వారిని వెతికి రక్షించేందుకు ఆయన ఈ లోకానికి వచ్చాడన్నారు,మనకు శాంతి సమాధానం నెమ్మదినీ దయచేసి నా, గొప్ప దేవుడు యేసు క్రీస్తు ప్రభువు అని ఆయన అభివర్ణించారు. ఈ క్రిస్మస్ వేళలో ఆయన ప్రేమను చాటుతూ మనమంతా కలిసిమెలిసి ప్రేమతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం క్రిస్మస్ స్కిట్స్ కొరియోగ్రఫీ లతో చిన్నారులు ఆకట్టుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పాస్టర్ రాజశేఖర్ ను శాల్వతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మసాయిపెట్ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, కాషాబోయిన శ్రీనివాస్, అన్నం ఆంజనేయులు, బల్ రెడ్డి,
కొండి శ్రీనివాస్, ప్రకాష్, ఇసాక్, ప్రజలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు

# నాగులవంచ శ్రీ కోదండ రామాలయం కి రెండున్నర లక్షలు %ఖీణ% చేసిన ఎన్ఆర్ఐ

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.అమెరికాలో నివాసం ఉంటున్న నాగలవంచకు చెందిన యెనిశెట్టి నవీన్ కుమార్, సాయి భవాని ఫ్రాన్సి లు నాగులవంచ శ్రీ కోదండ రామాలయం రెండున్నర లక్షల రూపాయలు %ఖీణ% చేశారు. ఇట్టి పిక్స్ డిపాజిట్ పై ప్రతి వచ్చే వడ్డీని మాత్రమే స్వామి వారి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ తో పాటు వారి తల్లిదండ్రులు యెనిశెట్టిరాజేశ్వరరావు , మాధవి ,ఇరుకుల్లా నవ్య, విశ్వ నర్తన్ , ఉదన్య గ్రామ పెద్దలులి వంకాయలపాటి సత్యనారాయణ, వెచ్చా మంగయ్య , ఇమ్మడి శెట్టి నారాయణరావు, సిలివేరు సైదులు, యల్లంపల్లి చిన్న అప్పారావు, కొత్తమాసు నరేష్, సామినేని లక్ష్మీరాజ్యం , ఆత్మకూరి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# మల్లు భట్టి విక్రమార్క కి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపిన చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు మత్కేపల్లి ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు బట్టి విక్రమార్క ను చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ షంషుద్దీన్,కోల నాగేశ్వరరావు,ఆడెపు శ్యామ్,కొలుకుల వెంకటేశ్వర్లు,బండి వెంకటేశ్వర్లు, బచ్చు ఖాదర్ బాబు,పొనుగోటి రత్నాకర్,కొడవకంటి మోహన్ రావు, పొనుగోటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# బస్వాపురం అభివృద్ధికి సహకరించండి... సర్పంచ్ ఆవుల నరసింహారావు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండల పరిధిలో ఉన్నటువంటి బస్వాపురం అభివృద్ధికి సహకరించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారుల భాగస్వామ్యం కావాలని నూతన సర్పంచ్ ఆవుల నరసింహారావు అధికారులను కోరారు. నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన నరసింహారావు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, తహసిల్దార్ బాబ్జి ప్రసాద్, ఎస్సై వీరేందర్, ఐకెపి ఎపిఎం నాగ పుల్లారావు, విద్యుత్ ఏఈ చావా శ్రీధర్, మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ లను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ అధికారుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని గ్రామంలో సమస్యల సాధన కోసం అధికారులు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రకాని నరసింహారావు, గ్రామ పెద్దలు రాసాల మోహన్ రావు, మార్గం శ్రీను, బద్దల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్‌సిఎన్‌లో జరిగిన ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హాజరైన కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి



సి కె న్యూస్ షాద్నగర్ : డిసెంబర్ 25:షాద్‌నగర్‌లోని ఎఫ్‌సిఎన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఎఫ్‌సిఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ గీత మరియు డాక్టర్ థామస్ సమక్షంలో సిబ్బంది మరియు వృద్ధులు హాజరయ్యారు.

# క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల కేంద్రంలోని క్రైస్ట్ చర్చ్ క్రీస్తు సంఘం వారి ఆధ్వర్యంలో... క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు. అనంతరం క్రైస్ట్ చర్చిలో పేదలకు దుస్తుల కార్యక్రమంలో వారి పిల్లలు జేసీత, జ్ఞాపిక, శాంసన్ చేతుల మీదుగా నిరుపేదలకు దుస్తులను అందజేశారు.

అనిల్ కుమార్ మాట్లాడుతూ... ఏసుక్రీస్తు వారు నడిచిన మార్గంలోనే ప్రతి ఒక్కరూ నడవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రేమ,దయ కలిగి ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో... సంఘ పెద్దలు,సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డిని సన్మానించిన బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్

సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందిన ఎర్ర సోమిరెడ్డిని హైదరాబాద్ లో బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ వారిని సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. లింగరాజుపల్లి గ్రామం అభివృద్ధి చేసి ముందంజలో నడిపిస్తాను అని నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి గారు తెలియజేశారుఈ కార్యక్రమం లో కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## చింతకాని మొదటి వార్డు సభ్యులు వేముల కొండలరావు (ఆకాష్) ను ఘనంగా సన్మానించిన క్రైస్ట్ చర్చ్ క్రీస్తు సంఘం సభ్యులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :
చింతకాని మండల కేంద్రాల్లోని క్రైస్ట్ చర్చి నందు ఒకటవ వార్డు సభ్యులుగా గెలుపొందిన సందర్భంగా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో... సంఘ పెద్దలు, సంఘ సభ్యులు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న సర్పంచ్ కిలారు మనోహర్ బాబు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి : చింతకాని మండల కేంద్రంలోని క్రైస్ట్ చర్చ్ క్రీస్తు సంఘం వారి ఆధ్వర్యంలో... క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఉప సర్పంచ్ కోళ్ల ఉమారాణి, ఒకటవ వార్డ్ సభ్యులు వేముల కొండలరావులి,పొనుగోటి బాబు, గంధసిరి లలిత,ఈ సందర్భంగా చర్చి పాస్టర్ తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం చర్చ్ పాస్టర్స్ శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రిస్మస్ అంటే ప్రేమ శాంతి సంతోషాలని నింపే పండగని క్రైస్తవులు సంతోషాల నడుమ క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవాలని అన్నారు..
అనంతరం ఒకటవ వార్డు సభ్యులు వేముల కొండలరావు గత 20 సంవత్సరాల నుంచి పేదలకు, దుస్తులు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈరోజు కూడా అనేక నిరుపేదలకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని. ఏసుక్రీస్తు గారు చెప్పిన మాటలు ప్రేమ, సహాయం ప్రతి ఒక్కరు నడవాలని ఏసుక్రీస్తు వారి స్ఫూర్తితో సహాయం చేస్తున్నామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో... సంఘ పెద్దలు,సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ పర్చ రామచంద్రరావు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో %వా.జు.ఖీ% పరలోక రాజ్య మార్గం ప్రార్ధన మందిరంలో జొన్నలగడ్డ పుల్లారావు రత్నకుమారి దంపతులు నూతన సంవత్సర క్యాలెండర్ను స్పాన్సర్ చేయడం జరిగింది.. క్యాలెండర్ ఆవిష్కరణను గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు ఆవిష్కరించారు, అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు సర్పంచ్ తెలియజేశారు.... ప్రార్థన మందిరం వచ్చే వారిలో ఒంటరి మహిళలకు చీరలు పంపిణీ చేశారు... స్పాన్సర్ చేసిన జొన్నలగడ్డ పుల్లారావు రత్నకుమారి దంపతులను సర్పంచ్ పర్చ రామచంద్రరావు అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాస్టర్ గుండ్ల ప్రవీణ్, ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ మెంబర్ ఉన్న బేబీ రాణి , గుండ్ల భద్రమ్మ, గుండ్ల మహా లక్ష్మయ్య , తంగిరాల నరసింహారావు , గుండ్ల రాంబాబు,తంగిరాల తిరపయ్య, ఈర్ల విరబాబు మరియు సంఘస్తులు పాల్గొన్నారు..

## ఆత్మకూరు ఎం లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ ఆత్మకూరు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్పు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఆలేరు నియోజకవర్గం లోని క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నారని ఏసుప్రభు బోధనల పూర్తితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధికి తోడ్పడుతున్న మన్నారు ప్రభుత్వ ధ్యేయం ప్రజాక్షేమం ప్రజా సంక్షేమం ముఖ్య లక్ష్యం అని కొనియాడారు

# క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నాయకులు మండల నాయకులు

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం క్రిష్ణమస్ పండుగ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన లిజిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు రామిశెట్టి రాంబాబు దుద్దుకూరి మధుసూదన్ రావు వారితో పాటు నూతనముగా ఎన్నుకోబడిన సర్పంచులు కొర్సా రమేష్ తాటి అరుణ్ కుమార్ బానోత్ మంగీలాల్ నాయక్ బానోత్ కిషన్ బానోత్ ప్రసాద్ మరియు కాంగ్రెస్ నాయకులు ఉసికల వెంకటేశ్వర్లు మలకం వీరభద్రం లాకావత్ లచ్చు నాయక్ గుగులోత్ బాలాజీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# పనితీరు నచ్చి కాంగ్రెస్ లో చేరికలు.

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో.

సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25. ప్రజాపాలన పనితీరు నచ్చి నూతన వార్డు మెంబర్లు స్వచ్ఛందంగా కాంగ్రెస్ లో చేరుతున్నారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు దంతూరి పరమేష్ గౌడ్ నూతనంగా ఎన్నుకోబడిన బిజెపి వార్డు మెంబర్లు దంతూరి జ్యోతి పరమేష్.కోనపురి అనురాధ లింగస్వామి.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరిన వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు. బాలగోని నరసింహ గౌడ్ రాపోలు మల్లేశం.రాపోలు



మంజుల సునీల్. ప్రముఖ పారిశ్రామికవేత బాలగోని లక్ష్మీనారాయణ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు సుదర్శన్ ఫాలోజు రాజయ్య గోద అచ్చయ్య గౌడ్ దేవరపల్లి భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటం గణేష్ గౌడ్ దాసరి శ్రీనివాస్ పులగం అంజిరెడ్డి రాపోలు ఎల్లయ్య దంతూరి దుర్గయ్య గౌడ్ దంతూరి మల్లయ్య గౌడ్ రాపోలు విష్ణువర్ధన్ రాపోలు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25.మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో కులాలకు, మతాలకు అతీతంగా గ్రామ యువత, పెద్దల ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వెల్వర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ గ్రౌండ్ అభివృద్ధి, యువత కోసం గ్రంథాలయం, క్రీడాకారుల కోసం భవనం ఏర్పాటు చేసే విధంగా గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లను, పెద్దలను, యువతని అందరిని కలుపుకొని ముందుకు పోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్కూరి రాములు, యూత్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్, నాగిల్ల రాము, ఉపాధ్యక్షులు ఎండి పాషా, చెవ్వ పవన్, సూరబోయిన దయాకర్, ప్రధాన కార్యదర్శిలు బోదాసు రాజు, బుంగమట్ల కృష్ణ, కూచిమల్ల నాగేష్, కార్యదర్శి బద్దుల ప్రశాంత్, కోశాధికారి మల్లం సాయి, శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంజి అశోక్, కాసుల పెద్దులు కడవెరి యాదగిరి, గ్రామ పెద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి టీవీ రిపోర్టర్ సినియర్ జర్నలిస్ట్ జాకీర్ కుమారుడు ఎంగేజ్మెంట్

హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సి కే న్యూస్ షాద్ నగర్:డిసెంబర్ 25:షాద్ నగర్ పట్టణంలో కింగ్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో సీనియర్ జర్నలిస్ట్ సాక్షి టీవీ రిపోర్టర్ జాకీర్ కుమారుడు ఎంగేజ్మెంట్ హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం,ఖదీర్, తుపాకుల శేఖర్,



,మహబూబ్. గంగమోని సత్తయ్య,,లింగారెడ్డి గూడ ఉప సర్పంచ్ అశోక్, తదితరులు పాల్గొన్నారు

## చెత్త ట్రాక్టరు కు మరమతు చేయించిన ఉప సర్పంచ్.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు

డిసెంబర్ 25.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలో గతంలో ఆగిపోయిన చెత్త ట్రాక్టర్ ని ఉపసర్పంచ్ గొడ్డేటి సత్యనారాయణ గారు సొంత నిధులతో చెత్త ట్రాక్టర్ ని ప్రారంభం చేయడం జరిగింది..ఈ కార్యక్రమనికి అరూర్ సర్పంచ్ సుక్క ముత్యాలు గారు అరూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహా వార్డ్ మెంబర్ వేముల అనిల్ మరియు ధమారా అంజయ్య పోలేపక నర్సింహా బత్తిని వెంకటేష్ సురకంటి నాగిరెడ్డి క్యాదరి నరేష్ కొప్పుల మధు ఆవుల స్వామి గ్రామ పంచాయతీ సిబంది పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి సర్పంచ్ ని ఉప సర్పంచిని సన్మానించిన యూత్ నాయకులు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బోడిగే లింగస్వామిని ఉపసర్పంచ్ ని సాధారణంగా శాలువాతో సన్మానం చేసిన గ్రామ యువకులు బత్తిని సాంబయ్య బత్తిని నరసింహ గంగాధరి సత్యనారాయణ బొంగు మల్లేశం. తదితరులు పాల్గొన్నారు



## ఆత్మకూరు మండలంలో మురిపి రాల గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నూతన సర్పంచ్ అంబోజు ధనమ్మ శంకరయ్య



సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:మొరిపిరాల చర్చ్ లో ఈరోజు జరిగిన వేడుకలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఆంబోజు ధనమ్మ శంకరయ్య ఈ కార్యక్రమంలో మరియు గ్రామ ప్రజలు నాయకులు వివిధ హెూదాలో ఉన్న నాయకులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు

## మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులుగా ఉపేందర్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ శైక్ అజిజ్
ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాను సారం ఆత్మకూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్ ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ ని శాలువా తో సత్కరించిన నరసింహపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండల సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ ని. శాల్వాతో సత్కరించిన నరసింహపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎంపికైన పాలకవర్గం. ఎంపికైన నూతన పాలకవర్గంతో సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిజమైన విజేత కలిగి ఉండాలని. భారతదేశ సర్వభామత్వం మరియు ఏకత్వాన్ని కాపాడాలని.శాంతి భద్రతలను పాటించాలని. సబ్ ఇన్స్పెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన నరసింహాపురం సర్పంచ్ లోయ ఉపేందర్ . 6 వార్డ్ మెంబర్ లంజపల్లి శ్రీను నరసింహాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాటురాయి వెంకట్రావు నరసింహాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మట్టి అంజయ్య పట్టేటి నాగేశ్వరరావు లోయ గోపి . ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆర్ సీఎం చర్చి లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించిన రఫెల్ ఫాదర్.





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :తిరుమలాపురం గ్రామంలోని %=జవీ% చర్చి ఆవరణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించ పడ్డాయి రఫెల్ ఫాదర్ మాట్లాడుతూ క్రీస్తుశకం 336లో రోమ్‌లో కాన్‌స్టాంటైన్ చక్రవర్తి కాలంలో డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. (%జష్త్రతీఅర్‌మ్ఖం%) అంటే క్రీస్తు జనన పండుగ, దీనిని ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకుంటారుబీ ఈ పండుగ ప్రేమ, శాంతి, దానధర్మాలకు ప్రతీక, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, పిల్లల చేత కేక్ కట్ చేయడం,ప్రతి ఇంటి ఆవరణలో స్టార్ పెట్టుకోవడం,ఇళ్లను అలంకరించుకోవడం, క్రిస్మస్ చెట్లు, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, శాంతా క్లాజ్ వంటి సంప్రదాయాలతో ఈ పండుగను జరుపుకుంటారు. ఏసుక్రీస్తు దేవుని కుమారుడని, మానవజాతి రక్షకుడని క్రైస్తవులు విశ్వసిస్తారు, ఆయన జననం దేవుని ప్రేమకు నిదర్శనంగా భావిస్తారు. క్రిస్మస్ సందేశాలు ప్రేమ, శాంతి, సంతోషం, త్యాగం, సేవ వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయి, ఇవి యేసుక్రీస్తు జననాన్ని స్మరిస్తూ, ఇతరులతో ప్రేమను పంచుకోవడానికి, దేవుని ఆశీర్వాదాలను పొందడానికి ప్రోత్సహిస్తాయిబీ %=జవీ% చర్చి ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న ముఖ్య అతిథిగా సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కుటుంబం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని చర్చి పండగ నిమిత్తం రెండు వేల రూపాయలు కానుక సమర్పించి దేవుని ఆశీర్వాదం పొందారు . బ్రదర్ శశి,జయరాజు పంతులు, సంఘస్తులు , యువతీ యువకులు,కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు!

## పేదల పెన్నిధి, కేవల్ కిషన్

తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి దమ్మి గారి కనకయ్య



డిసెంబర్ 25 ( సి కే న్యూస్) చేగుంట: చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో శుక్రవారం 26న జరగనున్న కామ్రేడ్ కేబుల్ కిషన్ ముదిరాజ్ జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దమ్మి గారి కనకయ్య చేగుంటలో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తూ అన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ భూసాముల, గుండెలలో దడ పుట్టించి, రైతుల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ అని కొనియాడారు, ఆయన సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కేవలం కిషన్ జాతర నిర్వహణకు 5 లక్షల కేటాయించడం అభినందనీయమని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బంద గోపాలకృష్ణ, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,చేగుంట మండల అధ్యక్షులు కాశ బోయిన పెద్ద భాస్కర్, యూత్ అధ్యక్షులు పుల్లబోయిన రవి, సోమ సత్యనారాయణ, తలారి షాదుల్లా, చేగుంట పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, సోమ వెంకట్, సోమ భూములు, కాశ బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు మాజీ ఎస్ఐ ఉమామహేశ్వరరావు మృతి.



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోఎస్సైగా...
2002 నుండి 2004 వరకు బాధ్యతలు నిర్వహించిన ఆత్మీయులు...
శ్రీ ఉమామహేశ్వర రావు
కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ...
విజయవాడ కైకలూరు లోని వారి నివాసంలో మృతి చెందారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించి.
శ్రీకాకుళం అడిషనల్ ఎస్పీగా ఇటీవలే రిటైర్ అయ్యారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న 3 వార్డు మెంబర్ షేక్ మీరా సాహెబ్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :క్రిస్మస్ పండుగ సందర్భంగా తిమ్మినేని పాలెం గ్రామంలో 3వ వార్డు నెంబర్ షేక్ మీరా సాహెబ్ కుటుంబ సమేతంగా దేవుని సన్నిధిలో ప్రార్థనలో పాల్గొని చర్చి ఫాదర్ రఫాయల్ ఉపదేశి మాస్టర్ చాపలమడుగు రాజు ను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం అందరికీ స్వీట్లు పంచుతూ దేవుని ప్రేమ కృపా కరుణ శాంతి సేవాభావం అందరికీ కలగాలని ఈ పండుగ క్రైస్తవ సోదరుల కుటుంబాలలో కొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ క్రిస్టియన్స్ సోదరి సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మత పెద్దలు పాల్గొనడం జరిగింది

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ పుల్లయ్య



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.రాత్రి 7–30 గంటలకు ప్రొద్దుటూరు గ్రామ చర్చి పాస్టర్ శ్రీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు గ్రామంలోని శ్రీ కన్నేటి శ్రీనివాసరావు –బేబీ ఇంటి వద్ద జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య – భారతమ్మ పుణ్య దంపతులు అలాగే ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య గ్రామ పెద్దలు శ్రీ తూములూరి సత్యం పద్మావతి శ్రీ గుర్రం కొండ శ్రీ గుర్రం రామయ్య గ శ్రీ కన్నీటి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవ సోదర సోదరీమణులకు, మరియు మండల ప్రజలకు హృదయపూర్వక క్రిస్టమస్ శుభాకాంక్షలు

● బిఆర్ఎస్ పార్టీ జూలూరుపాడు మండల ప్రెసిడెంట్ చాపలమడుగు రాంమూర్తిలి



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలం ప్రపంచం అంతటా క్రిస్మస్ శోభ వెల్లివిరుస్తోంది. ప్రపంచం అంతా కలిసి జరుపుకునే ఏకైక అతిపెద్ద పండగ ఇది. యేసుక్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవులు పవిత్ర పండగగా జరుపుకుంటారు. పాపాన్ని త్యజించి మనసా, వాచా, కర్మణా పరిశుద్ధ జీవితం కొనసాగించినపుడే పరలోక ప్రాప్తి లభిస్తుందని యేసుక్రీస్తు భోదించారు. చెడును విడిచి మంచిని పంచిన వారి హృదయాల్లో ఆయన ఉంటాడని చెబుతారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలిపారు

## బిషప్ హౌస్‌లో క్రిస్మస్ సంబరం..

**సామాజిక సామరస్యానికి విందు వేదిక!**

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : ప్రేమ, కరుణల ప్రతిరూపం ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని కరుణగిరి బిషప్ హౌస్ గురువారం రాత్రి ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలు, తేనీటి విందు సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. బిషప్ , ఇతర క్రైస్తవ మత పెద్దలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి పండుగ సంబరాలను పంచుకున్నారు. అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. లోక రక్షకుడైన క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వమానవాళికి ఆదర్శమని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తరపున క్రైస్తవ సోదరులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

సందడిగా బిషప్ హౌస్

విద్యుత్ దీపాల అలంకరణలు, క్రిస్మస్ కేరల్స్ మధ్య బిషప్ హౌస్ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ తేనీటి విందులో పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు పాల్గొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పరస్పర ఆలింగనాలతో, చిరునవ్వులతో సాగిన ఈ వేడుక కరుణగిరిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నాయకులు మండల నాయకులు



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం క్రిష్ణమస్ పండుగ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన లిజిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు రామిశెట్టి రాంబాబు దుద్దుకూరి మధుసూదన్ రావు వారితో పాటు నూతనముగా ఎన్నుకోబడిన సర్పంచులు కొర్సా రమేష్ తాటి అరుణ్ కుమార్ బానోత్ మంగీలాల్ నాయక్ బానోత్ కిషన్ బానోత్ ప్రసాద్ మరియు కాంగ్రెస్ నాయకులు ఉసికల వెంకటేశ్వర్లు మలకం వీరభద్రం లాకావత్ లచ్చు నాయక్ గుగులోత్ బాలాజీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జగన్నాధపురం ఆర్.సి.యం చర్చి నందు సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించిన క్రిస్టమస్ సంబరాలు .



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :ప్రపంచ మానవాళి ఏసుక్రీస్తు జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని జగన్నాధపురం చర్చిలోని సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, ఫాదర్ శౌరి గారు క్రీస్తు బోధ లోని అందరూ నడవాల్సిందిగా తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పేద ప్రజలకు వృద్ధులకు సంఘస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో... సంఘ సభ్యులు, యవనస్తులు, ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పాల్గొన్నారు.

## సర్పంచ్ బిస్ ధనలక్ష్మి చందర్ గౌడ్ కు సన్మానం చేసిన కురుమ సంఘం నాయకులు



సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం) మండలం సర్పంచ్ బిస్ ధనలక్ష్మి చందర్ గౌడ్ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ కు కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధికి నా వంతు సహకారాలు అందిస్తానని అలాగే ఒక టేబుల్ 50 కుర్చీలు సంఘానికి అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు కోరే బిక్షపతి, పట్టణ అధ్యక్షుడు కోరే లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కోరే బీరప్ప, ప్రధాన కార్యదర్శి మజ్జిగ అశోక్, మండల యూత్ అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు, కోశాధికారి మజ్జిగ రవీందర్, నేడు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు శ్రీశైలం, జిల్లా నాయకులు మాజీ అధ్యక్షులు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలేరు నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకుంటున్నారని ఏసుప్రభు బోధనల స్ఫూర్తితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం అని మతాల సంక్షేమం అభివృద్ధికి తోడ్పడుతున్నారని క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య క్రిస్టియన్స్ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నాగేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధులు, బిసి సెల్ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థలాలు చూపించారు.... పట్టాలు ఇచ్చారు....



- ఇళ్ళ నిర్మాణాలు పూర్తయ్యాయి
- ఇంటి నెంబర్లు మాత్రం కేటాయించడం లేదు
- డబ్బులు డిమాండ్ చేస్తున్నారు
- తుమ్మల యుగంధర్ తో బాధితుల గోడు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : మాకు స్థలాలు చూపించారు....పట్టాలు ఇచ్చారు.... ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంటి నెంబర్లు మాత్రం కేటాయించడం లేదు, డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అంటూ పువ్వాడ ఉదయ్ నగర్ కాలని బాధితులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు , యువ నేత తుమ్మల యుగంధర్ ను కలిసి, తమ గోడు వెల బుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వీరనారి మహిళల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ 2004 , 2009 లో పువ్వాడ ఉదయ్ కాలని లో పేదలకు , ప్రభుత్వ భూమిగా గుర్తించి192 సర్వే లో ఇళ్ల స్థలాలు వాటితో పాటు పట్టాలు కూడా కేటాయించారని తెలిపారు. 58 జీ వో కిందా క్రమ బద్ధకరించారని , ఈ నిరుపేద లు ఇళ్లు నిర్మించు కోవడం తో పాటు నివసించడం ప్రారంభించారని తెలిపారు. ఈనేపథ్యం లో ఇంటి నెంబర్ల కు గాను పలు దఫాలు గా పంచాయితీ కార్య దర్శి కి దరఖాస్తులు చేసు కొన్నా ఫలితం కన్పించ లేదు. కార్య దర్శి డబ్బులు డిమాండ్ చేయడం , నిరుపేదల దగ్గర డబ్బులు లేకపోవడం మూలాన ఇప్పటి వరకూ ఇంటి నెంబరు రాలేదని వివరించారు. పేదలము మేమూ డబ్బులు చెల్లించ లేము అని చెప్పినా, వినకుండా ఇప్పటి వరకూ ఇంటి నెంబర్లు కేటాయించ లేదని చెప్పారు. ఖమ్మం నగరం లో నివాసం ఉంటున్న రత్న కుమారి అనే మహిళ పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో సర్పంచ్, కార్య దర్శి అండ దండలతో 192 సర్వే నెంబర్ లోగల ప్రభుత్వానికి చెందిన 300 గజాల స్థలాన్ని ఆక్రమించుకున్నదని భూక్యా ఉపేంద్ర బాయి ఆరోపించారు. పైగా ఆ ఖాళి స్థలానికి ( ఎటు వంటి నిర్మాణం జరుగక పోయిన ) ఇంటి నెంబర్ 4బి 155 ను ( ఆసెస్ మెంట్ నెంబర్ 601 ) ఈ సంవత్సరం ( 2025 ) సెప్టెంబర్ 4 వ తేదీన మంజూరు చేశారని విమర్శించారు. కావునా దయతలచి ఈ విషయం లో తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. సదరు మహిళ ఈ నిరుపేద లబ్ధిదారులకు ఈ స్థలం తనదేనంటూ నోటీసులు పంపుతూ భ్రాంతులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమెపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు . అదేవిధంగా సర్పంచ్, కార్య దర్శి ల పై చర్యలు తీసుకొనే అంశంలో ప్రభుత్వం కు నివే దించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే కబ్జా అయిన ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీన పరుచుకునేలా చూడాలని , అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో బాధితులు జోగు భాగ్యమ్మ , బత్తుల సుభద్ర , ఓర్సు రంగమ్మ , కాస బోయిన అలి వేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యువరాజ్ జెంట్స్ షోరూమ్ ను ప్రారంభించిన కమర్తపు , కాటంనేని దంపతులు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : ఇల్లందు క్రాస్ రోడ్ నందు యువరాజ్ జెంట్స్ షోరూమ్ ను ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామని ఇక్కడ రైమాండ్ , లినెన్ క్లబ్ , అరవింద్ , సియారామ్స్ , రాంరాజ్ , రూబీ వంటి బ్రాండెడ్ ఐటమ్స్ దొరుకుతాయని తెలిపారు . ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల ఫాబ్రిక్స్ పై అప్ టు 20% ఆఫర్ ఉంటుందని కావున నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో కమర్తపు సరిత , 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి , కాటంనేని వీరభద్రం , కాటంనేని వనశ్రీ మరియు షోరూం సిబ్బంది పాల్గొన్నారు .

## క్రైస్తవ సోదర సోదరీమణులకు, మరియు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక క్రిస్టమస్ శుభాకాంక్షలు




సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలం ప్రపంచం అంతటా క్రిస్మస్ శోభ వెల్లివిరుస్తోంది. ప్రపంచం అంతా కలిసి జరుపుకునే ఏకైక అతిపెద్ద పండగ ఇది. యేసుక్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవులు పవిత్ర పండగగా జరుపుకుంటారు. పాపాన్ని త్యజించి మనసా, వాచా, కర్మణా పరిశుద్ధ జీవితం కొనసాగించినపుడే పరలోక ప్రాప్తి లభిస్తుందని యేసుక్రీస్తు భోదించారు. చెడును విడిచి మంచిని పంచిన వారి హృదయాల్లో ఆయన ఉంటాడని చెబుతారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలిపారు

## క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ..



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం క్రిస్టమస్ పండుగ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరా సోదరీమణులకు క్రిస్టమస్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి కొరకు 2లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అర్జెసీ కృష్ణ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,కార్పొరేటర్ పల్లా రోజలీనా,జ్యోతి రెడ్డి,మాజీ సుధా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,తోట రామారావు,భారతి రాణి, కొల్లు పద్మ, పాస్టర్ సత్యపాల్,మందడపు నరసింహారావు,మాధవరావు,లక్ష్మణ్ నాయక్,క్రాంతి,మాటేటి కిరణ్,ఆరెంపుల వీరభద్రం, దయాకర్,కిషోర్,అనిల్,ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిశా కర్మ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం జిల్లా. 8వ డివిజన్ లోని గోపాలపురంలో గొల్లపూడి నరసింహారావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా దశదిశా కర్మ కార్యక్రమంలో భాగంగా యువ నాయకుడు తుమ్మల యుగేందర్, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ పాల్గొన్నారు. నరసింహారావు చిత్రపటానికి పులా మాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరావిమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## కమ్మ సంఘాల సమాఖ్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం

కమ్మ సంఘాల సమాఖ్య , తెలంగాణ వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బంజారాహిల్స్ మినిస్టర్స్ కోర్టర్స్ లో ఆవిష్కరించారు. తెలుగు వారి అభివృద్ధి కోసం కమ్మవారు ఎంత గానో కృషి చేసారని.... ఏ రంగం లో ఉన్నా... కమ్మ వారు ఆ రంగానికి వన్నె తెస్తారని...తుమ్మల అన్నారు.

రాబోయే కొత్త సంవత్సరం రాష్ట్రానికి , తెలుగు వారికి అంతా మంచి జరగాలని తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ కమ్మ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొడ్డు రవిశంకర్ రావు, గౌరవ సలహాదారు లు శ్రీ బండి రమేష్ ,టీపీసీసీ ఉపాధ్యక్షులు, శ్రీ కలగర శ్రీనివాసరావు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ వేముల పృధ్వి చౌదరి, సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ గంగ వరపు శ్రీ రామ కృష్ణ ప్రసాద్ , కోశాధికారి శ్రీ కం డెపనేని రత్నాకర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ బిక్కసాని నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ వేముల వెంకటేశ్వర్లు, కార్య వర్గ సభ్యులు శ్రీ వడ్డే చిరంజీవి, శ్రీ దోనవల్లి వేణు గోపాల్ రావు, రాష్ట్రం లోని కమ్మ సంఘాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు , ప్రతినిధులు సుమారు 300 మంది పాల్గొన్నారు.

కమ్మ సంఘాల సమాఖ్య కార్య వర్గం 2026 కొత్త సంవత్సరం లో కమ్మ వారికి మంచి జరగాలని , కమ్మ వారు అందరికి నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలిపారు.

## ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ తప్పని సరిగా ఉండాలి.

పాయకరావుపేట సికె న్యూస్ ప్రతినిధి పాయకరావుపేట పోలీస్ స్టేషన్ ను గురువారం నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ నందు రికార్డులు తనిఖీ చేసినారు. సీఐ అప్పన్న ఎస్సై పురుషోత్తం ఆలీ సిబ్బందికి వచ్చిన ఫిర్యాదు దారులతో పబ్లిక్ తో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని గౌరవించాలని, మహిళా పోలీస్ వారికి కూడా తెలియపరమైనది. పాయకరావుపేట ఎన్ హెచ్ 16 రోడ్డు మరియు మెయిన్ రోడ్డు నందు ట్రాఫిక్ విధులు సక్రమంగా నిర్వహించాలని తగు సూచనలు సిబ్బంది యావన్మందికి ఇవ్వడమైనది



## విద్యార్థులు చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలి.

- నర్సీపట్నం సిఐ రేవతమ్మ




నాతవరం సికె న్యూస్ ప్రతినిధి నాతవరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సిఐ రేవతమ్మ సందర్శించారు.
అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లల పెళ్లిళ్ల నివారణ గురించి ఫోక్స్ చట్టాల గురించి మాదకద్రవ్యాల గురించి వాటి దుష్ప్రభావం గురించి పిల్లలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం పిల్లలకు ఆడుకునేందుకు షటిల్ బ్యాట్స్. నెట్లో. వాలీబాల్ కిట్లు. రింగ్ టెన్నిస్ నెట్లో మరియు రింగులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు వారి సిబ్బంది హాస్టల్ వార్డెన్ పిల్లలు పాల్గొన్నారు.

## సింహగిరి పై ఘనంగా తులసీ మహోత్సం.

- భక్తులతో పోటెత్తిన అప్పన్న ఆలయం.



సింహాచలం సికె న్యూస్ ప్రతినిధి దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో గురువారం నాడు భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుండే వేలాది మంది భక్తులు సింహగిరికి తరలివచ్చి"జై వరాహ నృసింహ! జై సింహాద్రి అప్పన్నా!" అనే నినాదాలతో కొండను ఆధ్యాత్మికమయం చేశారు.
భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. సుజాత గారి ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పరిపాలన విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి వాద్రేవు రమణమూర్తి నేతృత్వంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. పర్యవేక్షణాధికారులు కంచి మూర్తి, బి. సత్య శ్రీనివాస్ (వాసు), కె. వెంకటేశ్వరరావులు క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు త్రాగునీరు, చిన్నారుల కోసం పాలు, మజ్జిగ అందేలా చూశారు. ప్రసాదాల విక్రయాలు మరియు అన్నప్రసాద వితరణ సజావుగా సాగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దేవస్థానం పి.ఆర్.ఓ నాయుడు భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ సమన్వయం చేశారు. అప్పన్న సన్నిధికి విచ్చేసిన ప్రతి భక్తుడు ప్రశాంతంగా దర్శనం పూర్తి చేసుకోగలిగారని, ఇది దేవస్థానం అధికారుల మరియు సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని ఈఓ ఎన్. సుజాత పేర్కొన్నారు. ముఖ్యముగా భద్రతా పరంగా గోపాలపట్నం సి ఐ సన్యాసినాయుడు పోలీసుల సహ కారాన్ని ఆమె కొనియాడారు.

## ఫెయిత్ హెూమ్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.





శ్రీకాకుళం సికె న్యూస్ ప్రతినిధి క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ సమీపంలో ఉన్న ఫెయిత్ హెూమ్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాస్టర్ గంజి ఎజ్రా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అంబటి కృష్ణారావు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జననం ఒక కొత్త యుగానికి నాంది పలికిందని పేర్కొంటూ, ఆయన బోధించిన మానవతావాదం, కరుణామయ తత్వం, ఎదుటివారి పట్ల జాలి%-%దయ గుణాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. దేవుని ఆశీస్సులు అందరి మీద ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ ప్రార్థన కార్యక్ర మంలో కె.వి.ఎల్.ఎస్. ఈశ్వరి, అంబటి దాలినాయుడు, గంగు కొండలరావు, పి.వి. రమణమూర్తి ఫైయిత్ హెూమ్ సంఘ ప్రతినిధి ఆర్ ప్రసాద్ రావు.వై అబ్రహాం. మజా రమణ ఆసనాల ఆశీర్వాదం. ఆకుల ఏసు దాసు తదితరులు పాల్గొని క్రిస్మస్ వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.

## పశువులు రవాణా అడ్డుకున్న పోలీసులు.

- గోశాలకు 27 పశువులు తరలింపు.



పాయకరావుపేట సికె న్యూస్ ప్రతినిధి అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న రెండు బొలెరో వాహనాలను బుధవారం రాత్రి స్థానిక పోలీసులు పట్టు కొన్నారు. ఆ వాహనాల్లో తరలిస్తున్న 27 పశు వులను స్వాధీనం చేసుకుని గోశాలలకు పంపించారు. ఈ పశు వుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ పశు వుల రవాణా చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని చెప్పారు. అలాగే పీడీ యాక్ట్ లు కూడా త్వరలో పెట్టబోతున్నామని తెలియజేశారు.



# సర్వ మానవాళికి శుభ సందేశమే ఈ క్రిస్మస్

**దేవుడు ఈ లోకాన్ని ఎంతగానో ప్రేమించాడు అందుకనే తొలి మానవుడిని తన స్వరూపంలో తన పోలిక చొప్పున నేలమంటితో నిర్మించాడు. తొలి భార్య భర్తలైన హవ్వ ఆదాములతో అందమైన ఏదెను తోట ఏర్పాటు చేసి స్నేహితునిలా కొనసాగాడు. అయితే దుష్టుడైన సాతాను ప్రభావంతో వారు దేవుని ఆజ్ఞ మీరారు. ఆజ్ఞాతిక్రమమే పాపం. పాపం వలన వచ్చే జీతం మరణం. ఫలితంగా మానవులకు మరణం సంపాప్తమైంది. భూమి శపింపబడింది. భూమిపై మానవ మనుగడ కష్టతరంగా మారింది.**

అయితే తాను సృష్టించిన మానవుడిని మాత్రం దేవుడు ఎప్పుడూ విడిచి పెట్టలేదు. భూమిపై అక్రమం, స్వార్థం, హింస పెరిగిన తరుణంలో మానవులను రక్షించేందుకు నాయకులను, న్యాయాధిపతులను, రాజులను, ప్రవక్తలను ఏర్పాటు చేసినా మానవుని స్వభావంలో ఎటువంటి మార్పు లేకుండా పోయింది. పాపానికి నరుడు బానిసగా మారిపోయాడు.
మోసకరమైన హృదయంతో చీకటితో నిండిన జగతిలో నరకానికి వారసుడయ్యాడు. నరక పాత్రుడైన మానవుడ్ని రక్షించి నిత్య జీవం ఇచ్చేందుకు తిరిగి దేవునితో అనుసంధానం చేసేందుకు పరలోక దేవుడే నరరూపధారుడై రెండు వేల సంవత్సరాల క్రితం దివి నుంచి ఈ భువిపైకి వచ్చేందుకు సిద్ధ పడ్డాడు. మానవుల దేవుని అపారమైన ప్రేమకు గొప్ప తార్కాణమే క్రిస్మస్.

### అయితే తాను సృష్టించిన మానవుడిని మాత్రం దేవుడు ఎప్పుడూ విడిచి పెట్టలేదు:

భూమిపై అక్రమం, స్వార్థం, హింస పెరిగిన తరుణంలో మానవులను రక్షించేందుకు నాయకులను, న్యాయాధిపతులను, రాజులను, ప్రవక్తలను ఏర్పాటు చేసినా మానవుని స్వభావంలో ఎటువంటి మార్పు లేకుండా పోయింది. పాపానికి నరుడు బానిసగా మారిపోయాడు.
మోసకరమైన హృదయంతో చీకటితో నిండిన జగతిలో నరకానికి వారసుడయ్యాడు. నరక పాత్రుడైన మానవుడ్ని రక్షించి నిత్య జీవం ఇచ్చేందుకు తిరిగి దేవునితో అనుసంధానం చేసేందుకు పరలోక దేవుడే నరరూపధారుడై రెండు వేల సంవత్సరాల క్రితం దివి నుంచి ఈ భువిపైకి వచ్చేందుకు సిద్ధ పడ్డాడు. మానవుల పట్ల దేవుని అపారమైన ప్రేమకు గొప్ప తార్కాణమే క్రిస్మస్.

### ఎందుకంటే ఆ రోజుల్లో వివాహం కాకుండా ఏ స్త్రీ అయినా గర్భవతి అయితే బహిరంగంగా రాళ్ళతో కొట్టి చంపడం యూదుల ఆచారం:

అదే సమయంలో ఈ శుభ వర్తమానం దూత ద్వారా యోసేపుకు చేరుతుంది. యేసేపూ భయపడవద్దు మరియను చేర్చుకొనుటకు సందేహింప వద్దు. పరిశుద్ధాత్మ వలన ఈ కార్యం జరుగుతుంది. ఆమె కుమారునికి యేసు అని పేరుపెట్టాలి ఎందుకంటే తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షిస్తాడు. క్రీస్తు పుట్టుకకు వందల సంవత్సరాలకు ముందే యెషయా, మీకా లాంటి ప్రవక్తల ద్వారా చేసిన ప్రవచనాల నెరవేర్పు జరిగింది.

మరియ సుతుడికి ఇమ్మానుయేలను పేరు పెట్టబడుతుంది దానికి అర్థం 'దేవుడు మనకు తోడు'. యెషయా క్రీస్తు జననాన్ని ప్రవచిస్తూ 'ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింప బడెను, ఆయన భుజము మీద రాజ్య భారముండును, ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును అని పేర్కొన్నాడు. క్రీస్తుకు ముందుగా నడవడానికి వృద్ధ దంపతులైన జెకర్యా, ఎలీసబెతులకు కుమారుడిగా బాప్తీస్మమిచ్చు యోహాను అనుగ్రహించ బడ్డాడు. ఆయన పరిశుద్ధుడు కాబట్టి ఎటువంటి పాపము చేయకుండా పరిశుద్ధత కలవారినే దేవుడు ఏర్పాటు చేసుకున్నాడు.



-బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్,
హోప్ ఇన్ క్రైస్ట్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు, హైదరాబాద్.

### చరిత్ర సాక్షిగా...!

మానవ చరిత్రలో యేసు నమోదు చేయబడ్డాడు. సర్వలోకమునకు ప్రజా సంఖ్య రాయాలని రోమా చక్రవర్తి కైసరు ఔగుస్తు వలన ఆజ్ఞ వచ్చింది. యోసేపు దావీదు వంశములో పుట్టిన వాడు గనుక తనకు ప్రదానం చేయబడిన నిండు చూలాలైన మరియను తీసుకొని గలలియలోని నజరేతు నుండి యూదాలోని బేత్లహేముకు బయలు దేరాడు. ఎంతో ప్రయాసతో ముగించుకొని బేత్లహేము గ్రామం కూడిన ప్రయాణం చేరుకున్నారు.
అప్పటికే జనాభా సంఖ్యలో రాయబడటానికి వచ్చిన ప్రజలతో బేత్లహేము గ్రామం క్రిక్కిరిసి పోయింది. ఓ సత్రపు యజమాని దయతలచి తన పశువుల కొట్టంలో ఉండటానికి వీరికి చోటిచ్చాడు. ప్రసవ దినములు నిండటంతో మరియ శిశువును కని పొత్తి గుడ్డలలో చుట్టి పశువుల తొట్టిలో పరుండ బెట్టింది. అవని అంతా ఆయనదే అయినా స్థలం లేక రాజుల రాజుకు చివరకు పశువుల తొట్టె పవళించే పాన్పుగా మారిపోయింది. మనలను ధనవంతులుగా చేసేందుకు ఆయన దరిద్రుడాయేను అన్న లేఖనాల నెరవేర్పు నిజమైంది.

### దివిలో భువిలో సంబరాలు:

యేసు జన్మించిన వెంటనే అటు పరలోకంలోనూ ఇటు ధాత్రిలోనూ సంబరాలు మొదలయ్యాయి. ముందుగా పొలంలో గొర్రెలు కాసుకుంటున్న గొర్రెల కాపరుల వద్దకు ప్రభువు దూత శుభవర్తమానం వెళ్ళింది. ఆ దూత ద్వారా కలిగిన ప్రకాశమైన వెలుగును చూసి వారు భయపడగా దూత భయపడ వద్దని చెప్పి ప్రజలందరికీ కలుగబోవు మహా సంతోషకరమైన సువార్తమానము తెచ్చానని 'దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టాడని ఆయనే ప్రభువైన క్రీస్తు' అని ప్రకటించడం జరిగింది. అనంతరం పరలోకం నుంచి దూతల మహా సైన్యసమూహము 'సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు, ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానం కలుగును గాక' అంటూ స్తోత్ర గీతాలతో దేవుని మహిమ పరచారు. గొర్రెల కాపరులు వెళ్ళి పశువుల తొట్టిలో పండుకున్న శిశువును చూచి ఎంతో సంబరపడి శిశువును గూర్చి తాము చూసిన సంగతులన్నీ ఊరంతా ప్రచారం చేశారు.
యేసు జననం సందర్భంగా ఆకాశంలో ఒక అరుదైన నక్షత్రం వెలసింది. అది చూసిన తూర్పుదేశపు జ్ఞానులు ముగ్గురు తారను వెంబడించి ముందుగా యెరూషలేము చేరుకొని హేరోదు రాజును కలిసి యూదుల రాజుగా పుట్టినవాడు ఎక్కడ అని అడిగి తెలుసుకొని బేత్లహేము చేరుకొని బాల యేసును చూసి అత్యానందభరితులై సాగిలపడి పూజించి తాము తెచ్చిన బంగారము, సాంబ్రాణి, భోళము ప్రభువుకు కానుకగా సమర్పించారు. అలా క్రీస్తు జననం దివిని భువిని ఏకం చేసింది. దేవుడితో మరల మానవుడు పోగొట్టుకున్న సమాధానం కల్పించింది. అందుకే క్రిస్మస్ సర్వ లోక వేడుకగా మారిపోయింది. సామాన్యులకు, జ్ఞానులకు ఒకే పీట వేసింది.

### దేవుడు ఈ లోకాన్ని ఎంతగానో ప్రేమించాడు

అందుకనే తొలి మానవుడిని తన స్వరూపంలో తన పోలిక చొప్పున నేలమంటితో నిర్మించాడు. తొలి భార్య భర్తలైన హవ్వ ఆదాములతో అందమైన ఏదెను తోట ఏర్పాటు చేసి స్నేహితునిలా కొనసాగాడు. అయితే దుష్టుడైన సాతాను ప్రభావంతో వారు దేవుని ఆజ్ఞ మీరారు. ఆజ్ఞాతిక్రమమే పాపం. పాపం వలన వచ్చే జీతం మరణం. ఫలితంగా మానవులకు మరణం సంప్రాప్తమైంది. భూమి శపింపబడింది. భూమిపై మానవ మనుగడ కష్టతరంగా మారింది.

## క్రీస్తు జననం:

సర్వాధికారియైన దేవాది దేవుని జననం ఎంతో ఆశ్చర్యం, ఆనందం, అద్భుతం. జగముల నేలే రారాజు అతి సామాన్యుడిగా, దీనుడుగా ఈ ధరిత్రిపై అరుదెంచాడు. అందుకు యూదా దేశంలోని బేత్లహేము వేదికైంది. ఆ కాలంలో యూదా ప్రాంతం అంతా రోమా చక్రవర్తి కైసరు ఔగుస్తు ఏలుబడిలో ఉంది. హేరోదు యూదా ప్రాంతానికి అధినేతగా యూదుల రాజుగా కొనసాగుతున్నాడు.
గలిలయ ప్రాంతంలో అతి సామాన్య కుటుంబంలో పుట్టి నజరేతు వాడైన యోసేపుకు ప్రదానం చేయబడిన పరిశుద్ధురాలైన కన్యక మరియ గర్భంలో జన్మించడానికి సిద్ధమయ్యాడు. క్రీస్తు జననం శుభవార్త దేవుని ప్రధాన దూతయైన గబ్రియేలు ముందుగా మరియకు తెలియచేశాడు. దయారపాప్తురాలా అంటూ శుభవచనం పలికి దేవుని కృప పొందిన నీవు పురుష సంయోగం లేకుండా కన్యకగానే గర్భము ధరించి ఓ కుమారునికి జన్మనిస్తావు. ఆయనకు యేసు అని పేరు పెడతావు అతడు సర్వోన్నత దేవుని కుమారుడనబడతాడు అని దేవునిదూత చెప్పడంతో నవ యవ్వనంలో ఉన్న మరియ ఎంతో భయపడింది. ఇది ఎలా సాధ్యం అంటున్న తరుణంలో 'మరియా భయపడకు ఇది కేవలం దేవుని పరిశుద్ధాత్మ శక్తితోనే జరుగుతుంది. సర్వోన్నతుని శక్తి నిన్ను ఆవరిస్తుంది, పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడతాడు అన్న దూత పలుకులను మరియ వినయంగా స్వీకరించింది. మరియ తన ప్రమేయం లేకుండా గర్భవతి అయిందని తెలిసిన యేసేపు ఆమెను రహస్యంగా వదిలివేయాలని భావిస్తాడు.

అప్పటినుంచే ప్రపంచ చరిత్ర రెండుగా విభజింపబడింది. క్రీస్తుకు పూర్వం, క్రీస్తు శకంగా పిలువబడింది.

### క్రిస్మస్ అంటే ఆరాధన:

క్రిస్మస్ అంటే దేవుని నిండు మనసుతో ఆరాధించడం. మనకోసం పరలోక భాగ్యాన్ని వదులుకొని పవిత్రులుగా, పరిశుద్ధులుగా ఎలా జీవించాలో ఆచరణాత్మకంగా చూపించిన ఆ ప్రభువును వేనోళ్ళ స్తుతించడమే నిజమైన క్రిస్మస్. ఆరాధన అంటే అల్లరితో కూడిన ఆట, పాటలు కాదు అంబరాన్ని అంటే సంబరాలు జరపడం కాదు, విందులు వినోదాల్లో తెలియాడటం కాదు, హంగు ఆర్భాటం ఆడంబరాల్లో మునిగితేలడం కాదు.. దేవుని ఆరాధించు వారు ఆత్మతోను సత్యంతోనూ ఆరాధించాలి. క్రీస్తును హృదయం లో కలిగి ఉండటమే క్రిస్మస్. అదే క్రీస్తుకు కావాల్సిన ఆరాధన.
నశించి పోయే ఆత్మలకు నిత్యజీవము వర ప్రసాదంగా అందించాడు. నీతివంతమైన జీవితం, మారుమనస్సు, రక్షణ ద్వారా ఇది సాధ్యం అని చెప్పాడు అంతేకాదు ఈ లోకాన్ని జయించడానికి కావలసిన ప్రేమ, కరుణ, జాలి, దయ, శాంతం, సహనం, తగ్గింపు, వినయం, ఓర్పు ఎలా కలిగి వుండాలో తన జీవితం ద్వారా నేర్పించాడు. అన్నిటికీ మించి చీకటిలో బతుకుల్లో గొప్ప వెలుగు నింపేందుకు యేసు ఈ లోకానికి వచ్చాడు. నేను లోకమునకు వెలుగునైయున్నాను అని ప్రకటించాడు. ఆయనతో నడిచే వారు జీవపు వెలుగు కలిగి ఉంటారు.

### దేవుడే ఎందుకు దిగి వచ్చాడు?

క్రీస్తు రాకకు ప్రధాన కారణం పాపులను రక్షించుటకే. తొలి మానవుడు ఆదాము ద్వారా వచ్చిన పాపపు బీజం తీసివేయడానికి తన పరిశుద్ధ రక్తం ద్వారా సిలువపై బలిదానం ద్వారా ధరవాసులందరికి పాప విమోచన కోసం మనుషుల మధ్య నివసించేందుకు సర్వాధికారియైన దేవుడు శరీరధారి అయ్యాడు. అంతేకాదు యేసు ప్రభు ప్రజలందరికీ రక్షణ సువార్త అందించడం, పాపపు చెరలో వున్న వారికి విడుదల, అంధకారమైన జీవితాల్లో వెలుగు నింపడం, బాధల్లో నలిగి పోయినవారికి ఓదార్పు విడుదల ఇచ్చేందుకే నేను వచ్చానని ప్రకటించాడు.
ఈ క్రిస్మస్ శుభవేళ మనందరం క్రీస్తు స్వారూప్యంలోకి మారాలన్నది కరుణామయుని అభిలాష. అట్టి కృప దేవుడు మనందరికీ దయచేయును గాక! ఆమేన్..!

**మీ అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు.**

# ఢిల్లీలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా

**క్రిస్టియన్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో వేడుకలు**
**మావో నాగా క్రిస్టియన్ ఫెలోషిప్ ఢిల్లీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుక**
**యేసు బోధనలు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడిన నడ్డా**



బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా బుధవారం ఢిల్లీలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. మానవాళి శ్రేయస్సు, అందరి సంక్షేమం కోసం పాటుపడాలన్న యేసుక్రీస్తు బోధనలను ఈ సందర్భంగా నడ్డా గుర్తు చేశారు. ఢిల్లీలోని క్రిస్టియన్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో మావో నాగా క్రిస్టియన్ ఫెలోషిప్ ఢిల్లీ (ఎంఎన్‌సీఎఫ్‌డీ) నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సివిల్ లైన్స్‌లోని రాజ్‌పూర్ రోడ్డు చర్చిలో జరిగింది.
యేసుక్రీస్తు మానవాళికి ప్రేమ, కరుణ, సేవలను బోధించారని నడ్డా పేర్కొన్నారు. ఇంతటి ఆత్మీయ సమావేశంలో భాగం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా, ఈశాన్య రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రస్తావించారు. నాగాలాండ్‌లో కొత్తగా మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీస్తు బోధనలను స్ఫూర్తిగా తీసుకుని మానవాళి శ్రేయస్సు కోసం పని చేయాలని ఆయన కోరారు. బీజేపీ జాతీయ కార్యదర్శి, జాతీయ అధికార ప్రతినిధి అనిల్ కె ఆంటోనీ, ఢిల్లీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ, భారతీయ క్రిస్టియన్ మంచ్ ఛైర్మన్, జాతీయ ప్రతినిధి టామ్ వడక్కన్‌తో పాటు పలువురు సీనియర్ పాస్టర్లు, క్రైస్తవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.